TGTEL/26/A4846

# నవ సంఘర్షణ

తెలుగు దినపత్రిక

www.navasangharshana.com

CEO &Chief Editor: Medi Naresh

హైదరాబాద్ సంపుటి: 01. సంచిక: 44 శనివారం 19-09-2026 చీఫ్ ఎడిటర్: మేడి నరేష్ పేజీలు-8 వేల:2.00/-

## నవజాత శిశువులకు బంగారు ఉంగరం

28న కొత్త పథకం ప్రారంభించనున్న విజయ్



చెన్నై సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ తమిళనాడులోని ప్రభుత్వ దవాఖానల్లో పుట్టిన నవజాత శిశువులకు బంగారు ఉంగరం అందించే కొత్త పథకాన్ని సీఎం విజయ్ ఈ నెల 28 నుంచి ప్రారంభించనున్నారు. తైమామస్ తంగ మోతిరమ్ తిట్టం (మేనమామ బంగారు ఉంగరం పథకం) కింద ఒక గ్రాము బంగారు ఉంగరాలను అందించనున్నారు. 2026 జూన్ 22 తర్వాత పుట్టిన వారికి ఈ పథకం వర్తిస్తుంది.తొలిదశ పంపిణీలో భాగంగా 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విజయ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ పథకం పొందాలంటే తల్లిదండ్రులు తమిళనాడుకు చెందిన శాశ్వత నివాసితులై ఉండాలి. ఈ పథకం కోసం విజయ్ ప్రభుత్వం ప్రతి ఏడాది రూ. 755.83 కోట్లు కేటాయించనుంది.



# ఈనెల 20న ఛలో కొడంగల్, కోస్గి

### పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయండి : తెలంగాణ మాధవక్క

**మునుగోడు ,సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ** ఈ నెల 20 వ తేదీన తెలంగాణ రక్షణ సేన పార్టీ అధినేత్రి కల్వకుంట్ల కవిత ఏర్పాటు చేసిన పాంచజన్య సంకల్ప సభను కొడంగల్ నియోజకవర్గం లోని కోస్గిలో నిర్వహించడం జరుగుతుంది. ఈయొక్క కార్యక్రమాన్ని తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జ్ తెలంగాణ మాధవక్క కోరారు. ఈ సందర్భంగా తెలంగాణ మాధవక్క మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం హామీల అమలు విషయంలో పూర్తిగా విఫలమైందని 420 హామీలు ఇచ్చి 420 గా రేవంత్ రెడ్డి మారాడని కాంగ్రెస్ ప్రభుత్వం పై నిప్పులు చెరిగారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సొంత నియోజకవర్గమైన కొడంగల్ గడ్డమీద తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఎగురవేసేందుకు ఇది పునాది అని రానున్న ఎన్నికల్లో ఇక్కడి నుంచే మొట్టమొదటి జెండా ఎగురవేసి అధికారంలోకి కల్వకుంట్ల కవిత తెలంగాణ రక్షణ సేన పార్టీ వచ్చి తీరుతుందని కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ మాధవక్క సవాల్ విసిరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ముందు ఆరు గ్యారెంటీలని మోసపూరిత హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని అన్నారు. మహిళలకు 2500/- , స్కూటీ, తులం బంగారం, ఇందిరమ్మ ఇండ్లని, రైతు రాజ్యమని రైతులను పట్టించుకున్న పాపాన కాంగ్రెస్ ప్రభుత్వం లేదు అని ఆమె అన్నారు. నిరుద్యోగులకు కనీసం జాబ్ నోటిఫికేషన్ లేకుండా భవిష్యత్తులతో ఆడుకుంటున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వమని వార్నింగ్ ఇచ్చారు. అనేక రకాలుగా హామీలు ఇచ్చి తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్తులతో చెలగాటమాడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ రక్షణ సేన పార్టీ ఆధ్వర్యంలో జరిగే పాంచ జన్య సంకల్ప సభ చరమగీతం




పాడి రేవంత్ రెడ్డిని ఇంటికి పంపించి తీరుతామని మాధవక్క హెచ్చరించారు. కనీసం ఈ ప్రభుత్వంలో అన్ని శాఖలకు మంత్రులు లేనే లేరని డిమాండ్ చేశారు. ప్రభుత్వ కాలం గడుస్తున్న విద్యాశాఖ మంత్రి ,హోం శాఖ మంత్రి కరువైన కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రభుత్వ భూముల మీద ఉన్న దృష్టి ప్రజల మీద లేకుండా ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని తెలంగాణ మాధవక్క తీవ్రంగా మండిపడ్డారు. జరిగే పాంచ జన్య సంకల్ప సభకు యువత మేధావి వర్గం మహిళలు రైతులు నిరుద్యోగులు కార్మికులు సకలజనులు సబ్బండ వర్గాలు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతం చేసి తీరాలని తెలంగాణ మాధవక్క ప్రతి ఒక్కరికి పేరుపేరునా విజ్ఞప్తి చేశారు.

## మమత పార్టీ పేరు, గుర్తు గల్లంతు..

- ఉప ఎన్నికల ముందు దీదీకి మరో భారీ షాక్
- టీఎంసీ పేరు, పూలు--గడ్డి గుర్తును నిలిపివేసిన ఈసీ
- మమతా, రెబల్ వర్గాలు పాత పేరు, గుర్తు వాడొద్దని ఆదేశం
- రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తులను సూచించాలని ఈసీ ఆదేశం
- అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ ఉప ఎన్నికలు
- ఉప ఎన్నికల్లో కొత్త పేరు, గుర్తులతోనే పోటీ చేయాల్సిన పరిస్థితి
- ఈసీ నిర్ణయాన్ని మమతా వర్గం వ్యతిరేకించింది
- రెబల్ వర్గం ఈసీ నిర్ణయాన్ని సమర్థించింది
- రెండు వర్గాలకు వేర్వేరు తాత్కాలిక పేర్లు, గుర్తులు కేటాయించిన ఈసీ

02



## పిల్లల పాస్‌పోర్ట్‌పై కొత్త రూల్స్

- 15 ఏళ్లలోపు వారికి ఐదేళ్లే వ్యాలిడిటీ
- 18 ఏళ్ల వరకు మాత్రమే చెల్లుబాటు
- వయసును బట్టి తగ్గనున్న వ్యాలిడిటీ
- 13 ఏళ్ల వయసులో తీసుకుంటే ఐదేళ్ల కాలపరిమితి
- 18 ఏళ్లు దాటితే కొత్త పాస్‌పోర్ట్ తప్పనిసరి
- పిల్లల పాస్‌పోర్ట్‌లో 36 పేజీలే
- పాస్‌పోర్ట్ ఫీజుల్లోనూ మార్పులు

02



# దానం నాగేందర్‌పై అనర్హత వేటు!

### పార్టీ ఫిరాయింపుల కేసులో దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించిన హైకోర్టు

- స్పీకర్ అనర్హత పిటిషన్లను కొట్టివేసిన నిర్ణయాన్ని పక్కనపెట్టిన ధర్మాసనం
- 2024 ఏప్రిల్ 23 నుంచే ఎమ్మెల్యే పదవికి అనర్హత వర్తింపు
- 2023లో బీఆర్ఎస్ టికెట్‌పై ఖైరతాబాద్ నుంచి గెలిచిన దానం
- 2024లో కాంగ్రెస్ తరఫున సికింద్రాబాద్ లోక్‌సభకు పోటీ
- ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి దాఖలు చేసిన పిటిషన్లపై తీర్పు
- ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీగా ప్రకటించిన హైకోర్టు
- తీర్పు ప్రతిని స్పీకర్, ఎన్నికల సంఘానికి పంపాలని ఆదేశం
- ఖైరతాబాద్‌లో ఉపఎన్నికకు మార్గం సుగమం

**తెలంగాణ బ్యూరో, ప్రతినిధి:** ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పార్టీ మార్పు వ్యవహారంలో తెలంగాణ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. ఆయనపై అనర్హత పిటీషన్లను తిరస్కరిస్తూ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు తప్పుబట్టింది. దానం నాగేందర్ 2024 ఏప్రిల్ 23 నుంచే ఎమ్మెల్యేగా అనర్హుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. దానం నాగేందర్ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థిగా ఖైరతాబాద్ నుంచి గెలిచారు. ఆ తర్వాత కాంగ్రెస్‌లో చేరారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేశారు. దీంతో ఆయనపై అనర్హత వేటు వేయాలంటూ

-మిగతా 2 లో





02

## పాకిస్తాన్ మసీదులో ఆత్మాహుతి దాడి..

- ప్రార్థనలు చేస్తుండగా మసీదులో ఆత్మాహుతి దాడి
- ఖైదర్ పఖ్తుంఖ్వాలో ఘటన
- దాడిలో 21 మంది మృతి
- 70 మందికి పైగా గాయాలు.. ఆస్పత్రుల్లో చికిత్స
- మృతుల్లో 15 మంది పోలీసులు
- క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమం
- సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది
- మృతుల సంఖ్య పెరిగే అవకాశం
- దాడికి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థా బాధ్యత ప్రకటించలేదు



## 9.56 లక్షల ఇండ్లు కేటాయించండి

- కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి భేటీ
- తొలి విడతగా 2 లక్షల ఇళ్లు కేటాయించినందుకు కృతజ్ఞతలు
- మరో 9.56 లక్షల ఇళ్లను కేటాయించాలని విజ్ఞప్తి
- 11,56,915 గ్రామీణ కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయాలని కోరిన సీఎం
- ఎల్‌నినో ప్రభావంతో వ్యవసాయంలో పెరిగిన విద్యుత్ వినియోగం
- తాగునీరు, విద్యుత్ కొరత రాకుండా ముందస్తు ప్రణాళికలు
- ఎల్‌నినో పరిస్థితులపై కేంద్ర సహకారం అందించాలని విజ్ఞప్తి
- సన్నబియ్యం పంపిణీ, రైతులకు రూ.500 బోనస్ వివరించిన సీఎం

-హైదరాబాద్

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భేటీ అయ్యారు. పీఎంఏవైజీ పథకం కింద మొదటి విడతగా రాష్ట్రానికి రెండు లక్షల ఇండ్లను కేటాయించినందుకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. మరో 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. శుక్రవారం హైదరాబాద్‌లోని మాదాపూర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్ రావు,

-మిగతా 2 లో

## సెమీస్‌లో భారత్..

- క్వార్టర్‌ఫైనల్లో జపాన్‌పై భారత్‌కు 8 వికెట్ల విజయం
- 57 పరుగులకే జపాన్‌ను కుప్పకూల్చిన భారత బౌలర్లు
- తెలుగు తేజం శ్రీ చరణి 4 వికెట్లతో సత్తా
- షెఫాలీ వర్మకు 2 వికెట్లు.. బ్యాటింగ్‌లోనూ మెరుపు ఇన్నింగ్స్
- 15 బంతుల్లో 40 పరుగులతో షెఫాలీ వర్మ విధ్వంసం
- 6 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిన షెఫాలీ
- 5 ఓవర్లలోనే 2 వికెట్లకు 59 పరుగులు చేసిన భారత్
- మరో 90 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించిన భారత్
- రిచా ఘోష్ 6 బంతుల్లో 12 నాటౌట్‌తో ఆకట్టుకుంది



02

# మమత పార్టీ పేరు, గుర్తు గల్లంతు..

**-ఉప ఎన్నికల ముందు దీదీకి మరో భారీ షాక్**
**-టీఎంసీ పేరు, పూలు--గడ్డి గుర్తును నిలిపివేసిన ఈసీ**
**-మమతా, రెబల్ వర్గాలు పాత పేరు, గుర్తు వాడొద్దని ఆదేశం**
**-రెండు వర్గాలు కొత్త పేర్లు, గుర్తులను సూచించాలని ఈసీ ఆదేశం**
**-అక్టోబర్ 6న నందిగ్రామ్, రెజినగర్ ఉప ఎన్నికలు**
**-ఉప ఎన్నికల్లో కొత్త పేరు, గుర్తులతోనే పోటీ చేయాల్సిన పరిస్థితి**
**-ఈసీ నిర్ణయాన్ని మమతా వర్గం వ్యతిరేకించింది**
**-రెబల్ వర్గం ఈసీ నిర్ణయాన్ని సమర్థించింది**
**-రెండు వర్గాలకు వేర్వేరు తాత్కాలిక పేర్లు, గుర్తులు కేటాయించిన ఈసీ**



మమతా బెనర్జీ ఆధ్వర్యంలోని టీఎంసీ పార్టీకి ఎన్నికల సంఘం షాకిచ్చిన సంగతి తెలిసిందే. ఆ పార్టీ పేరును, గుర్తును ఇటు మమత వర్గం, రెబల్స్.. ఎవరూ వాడకూడదని ఎన్నికల సంఘం గురువారం మధ్యంతర ఆదేశాలు జారీ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం టీఎంసీ పార్టీలో పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీలు రెబల్స్‌గా మారిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో టీఎంసీ పార్టీ పేరును, పార్టీ గుర్తు అయిన పూలు-గడ్డి గుర్తును తమకే ఇవ్వాలంటూ ఈసీని కోరారు. దీనిపై మమత ఆధ్వర్యంలోని టీఎంసీ అభ్యంతరం వ్యక్తం చేసింది. వచ్చే నెలలో పశ్చిమ బెంగాల్‌లో రెండు స్తానాలకు ఉప ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో పార్టీ పేరు, గుర్తు అంశం కీలకంగా మారింది. దీంతో దీనిపై ఎన్నికల సంఘం స్పందించింది. ఇప్పటికిప్పుడు పార్టీ పేరు (టీఎంసీ)ని, గుర్తును ఎవరికీ కేటాయించలేమని ఈసీ తెలిపింది. అందుకే, తదుపరి ఆదేశాలు ఇచ్చే వరకు ఈ పార్టీ పేరును, గుర్తును రెండు వర్గాల్లో ఎవరూ ఉపయోగించకూడదని ఆదేశించింది. రాబోయే ఉప ఎన్నికల కోసం కొత్త పేరు, గుర్తు కేటాయిస్తామని ఇరు వర్గాలకు తెలిపింది. శుక్రవారం ఉదయం 11.00 గంటలలోపు మమత వర్గం, రెబల్ వర్గం.. తమ పార్టీ పేర్లు, గుర్తను సూచిస్తూ ఈసీకి తెలపాలని కోరింది. దీంతో మమత ఆధ్వర్యంలోని టీఎంసీ వర్గం.. తమ పార్టీ పేరు, గుర్తును ఎంపిక చేసుకుంది. ఈ మేరకు ఈసీకి మెయిల్ ద్వారా సమాచారమిచ్చినట్లు తెలుస్తోంది. వీటిని పరిశీలించనున్న ఈసీ.. మమత వర్గానికి, రెబల్ వర్గానికి వేర్వేరుగా పార్టీల పేర్లు, గుర్తులను కేటాయించనుంది. అయితే, ఈసీ నిర్ణయాన్ని మమతా బెనర్జీ వర్గం తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. తమ పార్టీ గుర్తును తమకు కేటాయించకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసింది. అయితే, ఈ నిర్ణయాన్ని రెబల్ గ్రూప్ సమర్థించింది. అక్టోబర్ 6న పశ్చిమ బెంగాల్‌లోని నందిగ్రామ్, రెజినగర్ అసెంబ్లీ స్థానాలకు ఎన్నిక జరగనుంది. ఇప్పుడు ఈసీ కేటాయించే గుర్తుపైనే మమత వర్గం అయినా.. రెబల్ గ్రూప్ అయినా పోటీ చేయాలి. టీఎంసీ పేరు, పూలు-గడ్డి గుర్తు ఉండదు.

# పిల్లల పాస్‌పోర్ట్‌పై కొత్త రూల్స్

**-15 ఏళ్లలోపు వారికి ఐదేళ్లే వ్యాలిడిటీ**
**-18 ఏళ్ల వరకు మాత్రమే చెల్లుబాటు**
**-వయసును బట్టి తగ్గనున్న వ్యాలిడిటీ**
**-13 ఏళ్ల వయసులో తీసుకుంటే ఐదేళ్ల కాలపరిమితి**
**-18 ఏళ్లు దాటితే కొత్త పాస్‌పోర్ట్ తప్పనిసరి**
**-పిల్లల పాస్‌పోర్ట్‌లో 36 పేజీలే**
**-పాస్‌పోర్ట్ ఫీజుల్లోనూ మార్పులు**




: దేశంలో పాస్‌పోర్ట్ రూల్స్ మారిపోనున్నాయి. ఈ మేరకు కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ కొత్త రూల్స్‌కు సంబంధించిన గెజిట్ నోటిఫికేషన్‌ను గురువారం, సెప్టెంబర్ 17న విడుదల చేసింది. కొత్త నిబంధనల ప్రకారం.. 15 ఏళ్లలోపు పిల్లలకు జారీ చేసే పాస్‌పోర్టు వ్యాలిడిటీ ఇకపై ఐదేళ్ల కాలపరిమితితోనే ఉంటుంది. అలాగే, 18 ఏళ్లు వచ్చే వరకు మాత్రమే వ్యాలిడిటీ కలిగి ఉంటుంది.18 ఏళ్ల తర్వాత జారీ అయ్యే పాస్‌పోర్టు మాత్రమే అదనపు వ్యాలిడిటీ కలిగి ఉంటుంది. ఈ అంశంలో ఇప్పటికే ఉన్న పాస్‌పోర్ట్ రూల్స్, 1980 చట్టానికి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మార్పులు చేసింది. పాస్‌పోర్ట్స్ (అమెండ్‌మెంట్) రూల్స్, 2026 పేరిట కొత్త నిబంధనలతో గురువారం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. దీనికి సంబంధించి సవరించిన రూల్ 12 (1ఏ) ప్రకారం.. 15 ఏళ్లలోపు వారికి 36 పేజీల పాస్‌పోర్టు జారీ చేస్తారు. 15 ఏళ్ల వయసులో తీసుకుంటే.. ఐదేళ్ల కాలపరిమితికి గాను 20 ఏళ్లు వచ్చే వరకు వ్యాలిడిటీ ఉండదు. గరిష్టంగా 18 ఏళ్ల వరకు మాత్రమే దీని వ్యాలిడిటీ ఉంటుంది. 13 ఏళ్లకు పాస్‌పోర్ట్ జారీ అయితే ఐదేళ్ల వ్యాలిడిటీతో 18 ఏళ్ల వరకు వాడుకోవచ్చు. అలాగే, 14, 15 ఏళ్లు అయితే.. గరిష్టంగా మరో నాలుగు, ఐదు సంవత్సరాల వ్యాలిడిటీ మాత్రమే వస్తుంది. 18 ఏళ్లు వచ్చిన వారు కొత్త పాస్‌పోర్టు తీసుకోవాల్సిందే. పిల్లలకు జారీ చేసే పాస్‌పోర్టులో గరిష్టంగా 36 పేజీలు మాత్రమే ఉంటాయి. పాస్‌పోర్టు దరఖాస్తు ఫీజులను ప్రభుత్వం ఇటీవల సవరించిన సంగతి తెలిసిందే. ఫీజులు పెంచుతూ అమెండ్‌మెంట్ రూల్ 8ను తీసుకొచ్చింది. దీనిపై ఇటీవలే నోటిఫికేషన్ జారీ చేసింది.

# దానం నాగేందర్‌పై అనర్హత వేటు!

మొదటి తరువాయి

బీజేపీ శాసనసభా పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి వేర్వేరుగా పిటీషన్లు దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టం, రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్ నిబంధనలను ఆయన ఉల్లంఘించారని పిటీషనర్లు హైకోర్టు దృష్టికి తీసుకెళ్లారు. పార్టీ ఫిరాయింపులకు సంబంధించిన ఆధారాలను స్పీకర్‌కు సమర్పించినప్పటికీ.. సరైన ఆధారాలు లేవంటూ స్పీకర్ ట్రిబ్యునల్ 2026 మార్చి 11న పిటీషన్లను తిరస్కరించిందని పేర్కొన్నారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ ఏలేటి మహేశ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి హైకోర్టును ఆశ్రయించారు. సుదీర్ఘ విచారణ అనంతరం చీఫ్ జస్టిస్ ధర్మాసనం స్పీకర్ నిర్ణయంపై కీలక ఆదేశాలు జారీ చేసింది. కోర్టు తాజా తీర్పుతో ఖైరతాబాద్ అసెంబ్లీ స్థానం ఖాళీ అయిన విషయాన్ని స్పీకర్, ఎన్నికల కమిషన్‌కు తెలియజేయాల్సి ఉంటుంది. దానం నాగేందర్ అనర్హతపై హైకోర్టు తీర్పును తొలుత సెప్టెంబర్ 16న వెలువరించాల్సి ఉండగా.. శుక్రవారానికి వాయిదా వేసిన విషయం తెలిసిందే.

# పాకిస్థాన్ మసీదులో ఆత్మాహుతి దాడి..

-ప్రార్థనలు చేస్తుండగా మసీదులో ఆత్మాహుతి దాడి
-ఖైదర్ పఖ్తుంఖ్వాలో ఘటన
-దాడిలో 21 మంది మృతి
-70 మందికి పైగా గాయాలు.. ఆస్పత్రుల్లో చికిత్స
-మృతుల్లో 15 మంది పోలీసులు
-క్షతగాత్రుల్లో పలువురి పరిస్థితి విషమం
-సహాయక చర్యలు చేపట్టిన రెస్క్యూ సిబ్బంది
-మృతుల సంఖ్య పెరిగే అవకాశం
-దాడికి ఇప్పటివరకు ఏ ఉగ్రవాద సంస్థా బాధ్యత ప్రకటించలేదు

**ఇస్లామాబాద్**




పాకిస్థాన్‌లోని ఖైదర్ పఖ్తుంఖ్వా ప్రాంతంలోని ఓ మసీదులో శుక్రవారం ఆత్మాహుతి దాడి జరిగింది. ప్రార్థనలు చేస్తున్న సమయంలో ఈ దాడి జరగ్గా.. 21 మంది మృతి చెందారు. 70 మందికి పైగా గాయపడి దవాఖానలో చికిత్స పొందుతున్నారు.మృతుల్లో 15 మంది పోలీసులు కూడా ఉన్నారు.రెస్క్యూ సిబ్బంది సహాయక కార్యక్రమాలు చేపట్టారు. పలువురికి తీవ్రంగా గాయాలు కావడంతో మృతుల సంఖ్య ఇంకా పెరిగే అవకాశం ఉన్నట్టు సమాచారం. ఈ దాడిపై ఇప్పటి వరకు ఏ ఉగ్రవాద సంస్థ ప్రకటన చేయలేదు.

# రైస్ మిల్లర్ల సమస్యలు పరిష్కరిస్తాం..

మొదటి తరువాయి

తూడి దేవేందర్‌రెడ్డి, గంప నాగేందర్, మోహన్‌రెడ్డి, గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. మిల్లర్ల వినతులను సానుకూల దృక్పథంతో పరిశీలిస్తామని, ప్రభుత్వ పరిధిలో ఏమి చేయగలమన్న దానిపై అన్ని కోణాల్లో ఆలోచిస్తామని, మిల్లర్లపై అనవసర భారం మోపాలన్న ఉద్దేశం ప్రభుత్వానికి లేదని స్పష్టం చేశారు. మిల్లర్ల ఇబ్బందులను సానుకూల దృక్పథంతో పరిశీలిస్తామని, మిల్లర్లు సమ్మెను విరమించాలని కోరారు.

బంద్ కొనసాగింపునకే మిల్లర్ల నిర్ణయం

ప్రభుత్వం ఎంత బుజ్జగించినప్పటికీ రైస్ మిల్లర్లు పట్టు వీడలేదు. తమ సమస్యలను పరిష్కరించే వరకు నిరవధిక బంద్‌ను కొనసాగిస్తామని ప్రకటించారు. ఈ మేరకు శుక్రవారం జరిగిన రాష్ట్ర కార్యవర్గం అత్యవసర సమావేశంలో నిర్ణయం తీసుకున్నట్టు రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు పాడి గణపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉటూరి వీరేశం వెల్లడించారు.

# ఆరు నూరైనా వెనక్కి తగ్గం!

మొదటి తరువాయి



అధికారిక రికార్డులు ఉన్నాయని తేల్చి చెప్పారు. సర్వే పూర్తయిన తర్వాత సాంకేతిక ఆధారాలతో వాస్తవాలు బయటకు వస్తాయని తెలిపారు. భూముల విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టదని, అయితే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, భౌతిక స్వాధీనం, రెవెన్యూ రికార్డులు, ఎన్నికల అఫిడవిట్లలో చూపిన ఆస్తుల మధ్య తేడాలు ఉంటే వాటిని రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సిందేనని అన్నారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాలలో ఉన్న భూముల విషయంలో స్థానికుల నుంచి వచ్చిన సమాచారాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. ఫామ్‌హౌస్‌కు సంబంధించిన భూముల్లో ప్రభుత్వ భూమి ఉన్నట్లు సర్వేలో తేలితే, చట్టప్రకారం ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అర్హులైన పేదలకు, ముఖ్యంగా దళితులకు ఉపయోగించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. 2004 అఫిడవిట్‌లో భూములు లేవని చెప్పి.. ఇప్పుడు వందల ఎకరాలు ఎలా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ భూములపై జరుగుతున్న చర్యల్లో ఎన్నికల అఫిడవిట్‌లో నమోదుకాని వివరాలు కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వాములమని చెబుతున్నప్పుడు, ఆ భూముల వివరాలు సంబంధిత ఎన్నికల అఫిడవిట్‌లో ఎందుకు కనిపించలేదు? అని మంత్రి ప్రశ్నించారు. కేటీఆర్ కొడుకు పేరిట 40 ఎకరాల భూమిపై స్పందిస్తూ నూనూగు మీసాల పిల్లవాడు ఏ వ్యాపారం చేశాడని ఇంత భూమి వచ్చిందని మంత్రి ప్రశ్నించారు.

హరీశ్‌రావు అఫిడవిట్‌పైనా పరిశీలన

హరీశ్‌రావు తన ఎన్నికల అఫిడవిట్‌లో చూపిన భూములు, ప్రస్తుతం ఉన్న భూములు, భౌతిక స్వాధీనం, ట్రస్ట్ పేర్లతో ఉన్న భూములు తదితర అంశాలను కూడా పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. అఫిడవిట్‌లో చూపిన విస్తీర్ణం కంటే ఎక్కువ భూమి ఉన్నట్లు తేలితే దాని చట్టబద్ధతను పరిశీలిస్తామని చెప్పారు. ఒక గుంట తేడా ఉన్నా అది ఎవరి పేరున, ఏ హక్కుతో ఉందో రికార్డుల ద్వారా తేలాలని అన్నారు. హరీశ్‌రావు కుటుంబ సభ్యులు మాజీ సైనికుడి నుంచి భూములు కొనుగోలు చేశారన్న వాదనపై కూడా మంత్రి స్పందించారు. భూమి లావాదేవీ జరిగితే దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, పట్టా, ఇతర చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఉండాలన్నారు. స్వాతంత్ర్యసమరయోధులు, మాజీ సైనికుల పేర్లతో జరిగిన భూ లావాదేవీలకు సంబంధించిన పత్రాలను కూడా అధికారికంగా పరిశీలిస్తామని చెప్పారు. ఏదైనా పత్రం తప్పుడుదాని వర్గించే విధంగా ఉన్నట్లు తేలితే, చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. అసైన్డ్ భూములకు సంబంధించి ప్రభుత్వం స్పష్టమైన విధానంతో ఉందని మంత్రి తెలిపారు. అసైన్డ్ భూముల విషయంలో రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ప్రభుత్వం గతంలో ఇచ్చిన అసైన్డ్ భూములపై ఒరిజినల్ పట్టాలు ఉన్నవారిని ఇబ్బంది పెట్టబోమని స్పష్టం చేశారు.

రంగనాయకసాగర్ భూముల వ్యవహారంపై రికార్డుల పరిశీలన

రంగనాయకసాగర్ పరిసర భూముల విషయంలో అప్పటి ఇరిగేషన్ శాఖ రికార్డులు, ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్, రెవెన్యూ రికార్డులు, రిజిస్ట్రేషన్ వివరాలను పరిశీలించాల్సి ఉందని మంత్రి పొంగులేటి తెలిపారు. వట్టినాగులపల్లి భూమికి తనకు ప్రత్యక్షంగా యాజమాన్య సంబంధం లేదని మంత్రి స్పష్టం చేశారు. ఆ భూమి తనది కాదని, డెవలప్‌మెంట్ కోసం తీసుకున్నామన్నారు. తాను రాజకీయాల్లోకి రాకముందే వ్యాపార రంగంలో ఉన్నానని, తన ప్రాజెక్టులకు అనుమతులు గత ప్రభుత్వాల సమయంలోనే వచ్చాయని తెలిపారు.

# 9.56 లక్షల ఇండ్లు కేటాయించండి

మొదటి తరువాయి



ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజుతోపాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలంటూ జూలైలో కేంద్రమంత్రికి చేసిన విజ్ఞప్తిని ఈ సందర్భంగా సీఎం గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంపై కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని తెలిపారు. ఎల్‌నినో నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని గుర్తు చేశారు. వ్యవసాయ రంగంలో ఎల్‌నినో పరిస్థితులను ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామన్నారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ అందించి ప్రోత్సహిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఫ్రూట్స్, వెజిటెబుల్ మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

# సెమీస్‌లో భారత్..

**-క్వార్టర్‌ఫైనల్లో జపాన్‌పై భారత్‌కు 8 వికెట్ల విజయం**
**-57 పరుగులకే జపాన్‌ను కుప్పకూల్చిన భారత బౌలర్లు**
**-తెలుగు తేజం శ్రీ చరిణి 4 వికెట్లతో సత్తా**
**-షెఫాలీ వర్మకు 2 వికెట్లు.. బ్యాటింగ్‌లోనూ మెరుపు ఇన్నింగ్స్**
**-15 బంతుల్లో 40 పరుగులతో షెఫాలీ వర్మ విధ్వంసం**
**-6 ఫోర్లు, 2 సిక్సర్లతో చెలరేగిన షెఫాలీ**
**-5 ఓవర్లలోనే 2 వికెట్లకు 59 పరుగులు చేసిన భారత్**
**-మరో 90 బంతులు మిగిలుండగానే లక్ష్యాన్ని ఛేదించిన భారత్**
**-రిచా ఘోష్ 6 బంతుల్లో 12 నాటౌట్‌తో ఆకట్టుకుంది**




**నిస్సిన్ (జపాన్)**

ఆసియా క్రీడల్లో భారత మహిళల క్రికెట్ జట్టు సెమీఫైనల్లోకి దూసుకెళ్లింది. మెరుగైన ర్యాంక్‌తో నేరుగా క్వార్టర్‌ఫైనల్లో బరిలోకి దిగిన హర్మన్‌ప్రీత్ కౌర్ సేన ఆతిథ్య జపాన్‌ను చిత్తు చేసింది. శుక్రవారం జరిగిన క్వార్టర్‌ఫైనల్లో 58 పరుగుల లక్ష్యాన్ని మరో 90 బంతులు ఉండగానే 8 వికెట్ల తేడాతో గెలుపొందింది. ఛేదనలో ఓపెనర్ షెఫాలీ వర్మ (40 నాటౌట్, 15 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సలు) దంచికొట్టింది. కమిలిని (0), భార్తి (6) నిరాశపరిచారు. రిచా ఘోష్ (12 నాటౌట్, 6 బంతుల్లో 2 ఫోర్లు) ఆకట్టుకుంది. 5 ఓవర్లలో 2 వికెట్లకు 59 పరుగుల చేసిన భారత్ ఆడుతూ పాడుతూ సెమీస్‌కు చేరుకుంది. తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్ 19.5 ఓవర్లలో 57 పరుగులకు కుప్పకూలింది. తెలుగు తేజం శ్రీ చరిణి (4/10), షెఫాలీ వర్మ (2/13) మాయ చేశారు. జపాన్ తరఫున ఓపెనర్లు అయాక (25), హరుణ (10) మాత్రమే రెండెంకల స్కోర్లు సాధించారు.

# యూపీఐ చార్జీలతో అమెరికా కంపెనీలకే లబ్ధి!

న్యూఢిల్లీ : రూ.2,000 పైబడిన యూపీఐ లావాదేవీలపై 0.4% మర్చంట్ ఫీజు వసూలు చేయాలన్న మోదీ సర్కార్ ప్రణాళిక ఎక్కువగా అమెరికా కంపెనీలకే లబ్ధి చేకూర్చనున్నది. వాణిజ్య నిపుణుల ప్రకారం.. ఈ ఫీజు అమెరికా కంపెనీ వాల్‌మార్ట్‌కు చెందిన ఫోన్ పేకు కొత్త ఆదాయ వనరును సృష్టించడంతోపాటు త్వరలో చేపట్టనున్న ఐపీవోకు ముందు దాని విలువను పెంచే అవకాశం ఉన్నది. భారత్ ఉచిత డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ, రూపే నెట్‌వర్క్ తమకు ప్రతికూలంగా మారాయని అమెరికా కంపెనీలు చాలాకాలంగా వ్యక్తం చేస్తున్న ఆందోళనలను కూడా ఈ చర్య కొంతవరకు తగ్గించవచ్చు. గ్లోబల్ ట్రేడ్ రీసెర్చ్ ఇనిషియేటివ్(జీటీఆర్ఐ) పేర్కొన్న అంచనాల ప్రకారం.. యూపీఐ లావాదేవీల్లో 80 శాతానికి పైగా ఫోన్ పే, గూగుల్ పే కలిపి నిర్వహిస్తున్నాయి.

అందువల్ల ఈ మార్పు ముఖ్యంగా ఈ రెండు సంస్థలకు ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉన్నది. అయితే దీని ప్రభావం యూపీఐ ఆపరేటర్లకే పరిమితం కాదు. అంతర్జాతీయ కార్డ్ నెట్‌వర్క్లైన వీసా, మాస్టర్‌కార్డ్ పోటీ స్థితిని కూడా ఈ మార్పు మెరుగుపరచవచ్చని జీటీఆర్ఐ వాదిస్తున్నది. యూపీఐతో పోలిస్తే కార్డ్ చెల్లింపులపై ఉండే వ్యయ వ్యత్యాసం తగ్గడమే దీనికి కారణమని చెప్తున్నది. క్రెడిట్ కార్డుకు ఎండీఆర్ 1.5% నుంచి 2.5% వరకు, డెబిట్‌కార్డుకు 0.9% వరకు ఉన్నది. కొత్త యూపీఐ రేటు 0.4% క్రెడిట్, డెబిట్ కార్డుల ఎండీఆర్ కంటే తక్కువగా ఉన్నది. భారత్‌లో సున్నా ఖర్చుతో కూడిన యూపీఐ వ్యవస్థ, చెల్లింపుల మార్కెట్‌లో రూపే స్థానం కలిసి వీసా, మాస్టర్‌కార్డ్ వంటి అంతర్జాతీయ నెట్‌వర్క్లను ఇప్పటివరకు ప్రతికూల స్థితితో ఉంచాయని థింక్‌ట్యాంక్ చెప్తున్నది. అయితే యూపీఐపై చార్జీలు విధించడం కార్డ్ నెట్‌వర్క్ల పోటీ సమీకరణాన్ని మారుస్తుందని జీటీఆర్ఐ తెలిపింది.




విదేశీల కంపెనీలకు అదనపు ఆదాయం!

ఈ నిర్ణయంపై అమెరికా ఒత్తిడి ప్రభావం చూపిందన్న వాదనలను ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తిరస్కరించారు. కొత్త విధానం స్థిరమైన చెల్లింపుల వ్యవస్థను రూపొందించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు ప్రభుత్వం తెలిపింది. అయితే భారతదేశపు పబ్లిక్ డిజిటల్ పేమెంట్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఉపయోగిస్తున్న విదేశీ యాజమాన్యంలోని టెక్నాలజీ కంపెనీలకు అదనపు ఆదాయాన్ని సృష్టించడానికి భారతీయ వ్యాపారులు, వినియోగదారులు సహాయపడాలా అని జీటీఆర్ఐ ప్రశ్నించింది. యూపీఐని భారతీయ ప్రభుత్వ సంస్థలు, బ్యాంకులు అభివృద్ధి చేశాయని, అయితే జీటీఆర్ఐ పేర్కొన్న అంచనాల ప్రకారం ఇప్పుడు ఫోన్ పే, గూగుల్ పే కలిపి 80 శాతానికి పైగా లావాదేవీలను ప్రాసెస్ చేస్తున్నాయని థింక్ ట్యాంక్ పేర్కొన్నది. ప్రభుత్వ మౌలిక సదుపాయాలను ఉపయోగిస్తున్న విదేశీ ప్లాట్‌ఫామ్‌లపై భాగస్వామ్య రుసుం విధించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలించాలని జీటీఆర్ఐ వాదిస్తున్నది. భవిష్యత్తులో ఇతర యూపీఐ లేదా రూపే లావాదేవీలకు కూడా ఫీజులను విస్తరించే అవకాశం ఉన్నదని చెప్తున్నది.

జీటీఆర్ఐ, భారతీయ ఫిన్‌టెక్ ప్రచురణ సంస్థ పేర్కొన్న అంచనాల ప్రకారం ఫోన్ పే యూపీఐ లావాదేవీల్లో 45 శాతం నిర్వహిస్తుండగా, గూగుల్ పే సుమారు 35 నుంచి 40 శాతం వరకు వాటాను కలిగి ఉన్నది. ఈ అంచనాల ప్రకారం లావాదేవీల పరిమాణంలో ఈ రెండు ప్లాట్‌ఫామ్‌లు కలిపి 80 శాతానికి పైగా వాటాను కలిగి ఉన్నాయి. ఫోన్ పేలో సుమారు 70 శాతం వాటా వాల్‌మార్ట్‌ది కాగా, గూగుల్ పేకు అమెరికాకు చెందిన గూగుల్ మాతృసంస్థ ఆల్ఫాబెట్ యజమాని. కొత్త ఎండీఆర్ వల్ల ఇంతకుముందు తక్కువ లేదా ఎలాంటి మర్చంట్ ఫీజు ఆదాయం రాని లావాదేవీల నుంచి చెల్లింపు యాప్‌లు ఆదాయం పొందే అవకాశం ఏర్పడుతున్నది. అయితే 0.4% మొత్తాన్ని చెల్లింపు యాప్‌లు పూర్తిగా తమ వద్ద ఉంచుకోవు. ఎండీఆర్‌ను బ్యాంకులు, చెల్లింపు వ్యవస్థలోని ఇతర భాగస్వాముల మధ్య పంచుతారు. గతంలో పరిశ్రమ అంచనాల ప్రకారం, థర్డ్ పార్టీ పేమెంట్ ప్రొవైడర్లకు సుమారు 30 శాతం, మిగిలిన మొత్తాన్ని జారీ చేసే బ్యాంకులు, అక్వైరింగ్ బ్యాంకులు పొందవచ్చని అంచనాలు ఉన్నాయి. అయితే ఫోన్ పేకు భారీ లావాదేవీల ఆధారంగా లభించే ఆదాయ పూల్‌లో కొంతభాగం కూడా ఆర్థికంగా గణనీయంగా మారవచ్చు.

వినియోగదారులపై భారం ఉండదా?

2026 ఆగస్టులో యూపీఐ 2,451 కోట్ల లావాదేవీలను ప్రాసెస్ చేసింది. వీటి విలువ రూ.29.9 లక్షల కోట్లు. ఈ లావాదేవీల్లో కొంత భాగంపై చిన్న మొత్తంలో ఫీజు విధించినా అది గణనీయమైన ఆదాయాన్ని సృష్టించే అవకాశం ఉన్నది. పరిశ్రమ, బ్రోకరేజ్ సంస్థల అంచనాల ప్రకారం.. వ్యవస్థ పూర్తిగా అమల్లోకి వచ్చిన తర్వాత వార్షిక ఎండీఆర్ ద్వారా సుమారు రూ. 16,000 కోట్ల నుంచి రూ.20,000 కోట్ల వరకు ఆదాయ పూల్ ఏర్పడే అవకాశం ఉన్నది.

# మేదరుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తాం





**-రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
మేదరుల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అవసరమైన సహకారం అందిస్తుందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఉప్పల్ బాగాయత్‌లో మేదరి కుల ఆత్మగౌరవ భవన నిర్మాణానికి నెలలోగా నిధులు మంజూరు చేసేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ రాష్ట్ర మేదరి మహేంద్ర సంఘం అధ్యక్షుడు జోర్రిగల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మంత్రికి సంఘం ప్రతినిధులు ఘన స్వాగతం పలికారు. వెదురుతో తయారు చేసిన టోపీ, ఇతర వస్తువులను అందజేసి సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మేదరుల క్రమశిక్షణను అభినందించారు. మేదరులకు ఉచితంగా వెదురు అందించడంతో పాటు ఆర్థికాభివృద్ధి కోసం బ్యాంకు రుణాలు అందేలా సహకరిస్తామని తెలిపారు. మేదరులను ఎస్టీ జాబితాలో చేర్చాలన్న విజ్ఞప్తిపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో చర్చించి సహకరిస్తామని చెప్పారు. తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ మేదరుల అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని కోరారు. సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వెదురు ఉత్పత్తుల స్టాళ్లను మంత్రి పరిశీలించారు. వెదురుతో వివిధ వస్తువులు తయారు చేస్తున్న కళాకారులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోన రాజశేఖర్, కోశాధికారి పాతకోటి ఉమా, ప్రచార కార్యదర్శి ప్యారసాని రమాకాంత్, సీనియర్ నాయకులు పారసాని బాలరాజు, రాష్ట్ర కోఆర్డినేటర్ కుమార్ మహేంద్రతో పాటు వివిధ జిల్లాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, మేదరి సంఘం నాయకులు, మహిళలు, యువత పాల్గొన్నారు. వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మేదరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమం విజయవంతానికి సహకరించిన నాయకులు, అధికారులు, పోలీసులు, మీడియా ప్రతినిధులకు సంఘం కోశాధికారి పాతకోటి ఉమా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ వెదురు దినోత్సవ విజయవంతానికి కృతజ్ఞతలు

**-హైదరాబాద్ జంట నగరాల మేదరి మహేంద్ర సంఘం నాయకులు**

**హైదరాబాద్,సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
: హైదరాబాద్ రవీంద్రభారతిలో శుక్రవారం నిర్వహించిన ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన రాష్ట్రంలోని వివిధ జిల్లాల మేదరి బంధువులకు హైదరాబాద్ జంట నగరాల మేదరి మహేంద్ర సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి ఎంతో శ్రమించి, పెద్ద సంఖ్యలో హైదరాబాద్‌కు తరలివచ్చి కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకొని రవీంద్రభారతిలో నిర్వహించిన కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి మేదరి సంఘాల నాయకులు, మహిళలు, యువత, కళాకారులు, సంఘం ప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జంట నగరాల మేదరి మహేంద్ర సంఘం నాయకులు మాట్లాడుతూ.. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల నుంచి కూడా మేదర బంధువులు ఎంతో ప్రయాసపడి హైదరాబాద్‌కు చేరుకుని కార్యక్రమంలో పాల్గొనడం అభినందనీయమన్నారు. వారి సమిష్టి భాగస్వామ్యం, క్రమశిక్షణ, సంఘీభావం కారణంగానే కార్యక్రమం విజయవంతంగా జరిగిందని పేర్కొన్నారు. ప్రపంచ వెదురు దినోత్సవం సందర్భంగా మేదరుల సంప్రదాయ వృత్తి, వెదురుతో తయారు చేసే వివిధ వస్తువులు, కళాకృతులను ప్రదర్శించేందుకు రవీంద్రభారతిలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు వెదురుతో తయారు చేసిన గృహోపకరణాలు, అలంకరణ వస్తువులు, సంప్రదాయ ఉత్పత్తులను ప్రదర్శించారు. కార్యక్రమానికి హాజరైన మేదర బంధువులు ఈ ప్రదర్శనలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మేదరుల సంప్రదాయ వృత్తి పరిరక్షణతో పాటు వారి ఆర్థిక, సామాజిక అభివృద్ధికి ప్రభుత్వ సహకారం అవసరమని అన్నారు. వెదురు అందుబాటు, వృత్తి ఆధునికీకరణ, ఆర్థిక సహాయం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం వంటి అంశాలపై ప్రభుత్వం మరింత దృష్టి సారించాలని కోరారు. కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి పెద్ద సంఖ్యలో మేదరులు హాజరుకావడంతో రవీంద్రభారతి ప్రాంగణం సందడిగా మారింది. మేదరుల ఐక్యతను చాటుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించారని నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు శీలం వెంకటేష్, హైదరాబాద్ జిల్లా మేదరి సంఘం ప్రధాన కార్యదర్శి పుట్ట లక్ష్మణ్, జిల్లా కోశాధికారి పాతకోటి మహేష్, జిల్లా ప్రచార కార్యదర్శి వాసం భార్గవ్, ప్యారసాని శ్రీశైలం, శీలం బాలచందర్, నోముల గోపాల్, గౌరవ అధ్యక్షుడు పారసాని సత్యనారాయణ తదితరులు పాల్గొని రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన మేదర బంధువులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ వెదురు దినోత్సవ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా మేదర బంధువులు అందించిన సహకారం మరువలేనిదని, ఎంతో ప్రయాసపడి హైదరాబాద్‌కు వచ్చి కార్యక్రమాన్ని ఘనంగా విజయవంతం చేసిన ప్రతి మేదర కుటుంబానికి హైదరాబాద్ జంట నగరాల మేదరి సంఘం తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు' అని సంఘం నాయకులు పేర్కొన్నారు. మేదరుల ఐక్యత, సంప్రదాయ వృత్తి పరిరక్షణ, ఆర్థిక అభివృద్ధి కోసం భవిష్యత్‌లో కూడా అందరూ కలిసికట్టుగా పనిచేయాలని వారు పిలుపునిచ్చారు.




## మంచిర్యాల జిల్లాలో పర్యటించిన

# పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ క్రిష్ణ

**-ఇందారం చౌరస్తాలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు.**

**జైపూర్, సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
కాంగ్రెస్ సీనియర్ లీడర్ మంతెన జగన్మోహన్రావు ఆధ్వర్యంలో నిర్వహించిన బైక్ ర్యాలీలో పాల్గొన్న పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ. ముందుగా శ్రీరాంపూర్ చౌరస్తాలోని సింగరేణి కార్మికుడి విగ్రహానికి పూలమాలలు వేసిన ఎంపి.
తర్వాత సిసిసి కార్నల్ లో ఎంపీ గడ్డం వంశీకృష్ణ కి గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు. తర్వాత మంచిర్యాల ఐబి చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి రైల్వే స్టేషన్ ముందున్న కాకా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన ఎంపీ.

**ఎంపీ వంశీ కామెంట్స్**
గత ఎన్నికల్లో ప్రజలు ఓడించిన అయ్యా కొడుకులకు బుద్ధి రాలేదు. ఇంకా యువతను రెచ్చగొట్టి రాజకీయాలు చేయాలనుకుంటున్నారు.
ఖబర్దార్ కేటీఆర్.. నీ ఆటలు సాగవు. నీళ్ళు నిధులు నియామకాలు పేరు చెప్పి రాష్ట్రాన్ని దోచుకుంది కేసీఆర్ ఫ్యామిలీ. 1500 మంది విద్యార్థుల బలిదానాల మీద కుర్చీ వేసుకుని కూర్చున్న వ్యక్తి కేసీఆర్. మళ్లీ కెసిఆర్ ను ఆదర్శంగా తీసుకొని గ్లోబరిన సంస్థ తో కుమ్మక్కై 25 మంది స్టూడెంట్స్ మృతికి కేటీఆర్ కారణం అయ్యాడు. గత పది యేండ్ల లో నిరుద్యోగ యువకులను మోసం చేసింది బి ఆర్ ఎస్ ప్రభుత్వం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందు రెండు ఎకరాల భూమి తప్ప ఇల్లు కూడా లేదు అన్న కేటీఆర్ 10 ఏళ్ల తర్వాత 1000 ఎకరాల భూములు ఓట్ల ఆస్తులు ఎలా వచ్చాయి. నిరుపేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వలేదు కానీ కెసిఆర్ కుటుంబంలో ఒక్కొక్కరికి ఒక్కో ఫామ్ హౌస్ నిర్మించుకున్నాడు. యువకులు విద్యార్థులతో కెసిఆర్ కేటీఆర్ రాజకీయాలు చేస్తున్నారు.
యువతపై కేసులు అవుతే తప్ప హీరోలు కాలేరు అంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రజా పాలన లో నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా టామ్కం సంస్థ ద్వారా మంత్రి వివేక్ వెంకటస్వామి ముందుకెళ్తున్నారు.
రాముడి పేరు చెప్పి బిజెపి పార్టీ రాజకీయాలు చేస్తుంది.
మంచిర్యాల నియోజకవర్గం లో ఎంపీ లాడ్స్ నుంచి కోటి 50 లక్షల నిధుల తో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేశాం. కాకా స్ఫూర్తితో పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధికి పాటుపడుతా.



## ప్రతి వినాయకుడికి రూ.2016 ల విరాళం సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీ రావు





**రామగిరి, సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో నెలకొల్పిన ప్రతి వినాయకుడికి రూ.2016/- విరాళం ఇవ్వనున్నట్లు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. గతంలో మాదిరిగానే తన వంతుగా ఈ విరాళాలు ఇస్తున్నామని తెలిపారు. ప్రతి ఏటా వినాయక విగ్రహం ఏర్పాటు చేసిన వారందరికి ఈ చిరు కానుక అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. వినాయకుని ఆశీస్సులతో విఘ్నాలు తొలగి ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో ఉండాలని ఆమె ఆకాంక్షించారు. ఈ సందర్భంగా శుక్రవారం రత్నాపూర్ గ్రామ లోని బేగంపేట ఎక్స్ రోడ్ లో పద్మశాలి సంఘం ఏర్పాటు చేసిన ,రాంనగర్ లో బొడ్రాయి వద్ద,గొల్ల వాడ మీద ఏర్పాటు చేసిన వినాయక విగ్రహాల వద్దకు వెళ్లి పూజలు నిర్వహించారు అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# పన్నూర్ అభివృద్ధిపై కలెక్టర్‌కు వినతిపత్రం

**-సర్పంచ్ చిందం మహేష్**



**రామగిరి,సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
శుక్రవారం రామగిరి మండల పరిధిలోని పన్నూర్ గ్రామ పంచాయతీ వకీల్‌పల్లి ప్లాట్‌లో గల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రభుత్వ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్షా సమావేశం జరిగింది. మండల ప్రత్యేకాధికారి,డీసీఎస్ఓ కె.శ్రీనాథ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శైలజా రాణి,పన్నూర్ సర్పంచ్ చిందం మహేష్, లద్నాపూర్ సర్పంచ్ వనం రామచందర్ రావు కలెక్టర్‌కు ప్రకృతి సిద్ధమైన పూలమొక్కను అందించి స్వాగతం పలికారు. ఈ సమావేశంలో పన్నూర్ గ్రామ అభివృద్ధి గురించి కలెక్టర్ తో సర్పంచ్ చిందం మహేష్ మాట్లాడారు. గ్రామంలోని మౌలిక వసతులు,చేపట్టాల్సిన పనుల గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం పన్నూర్ గ్రామాభివృద్ధిపై సుదీర్ఘంగా చర్చించగా,పలు స్థానిక సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరుతూ సర్పంచ్ చిందం మహేష్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు.

# యూపీఐతో గ్లోబల్ రెమిటెన్స్‌కు విజ్ ఫైనాన్సియల్ యాప్



**హైదరాబాద్,సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
యూపీఐ ఆధారిత చెల్లింపులను అంతర్జాతీయ మనీ ట్రాన్స్‌ఫర్లతో అనుసంధానిస్తూ విజ్ ఫైనాన్సియల్ కొత్త డిజిటల్ యాప్‌ను జీఎఫ్ఎఫ్-2026లో ఆవిష్కరించినట్లు విజ్ ఫైనాన్సియల్ వ్యవస్థాపకుడు, గ్రూప్ సీఈఓ అమీర్ నాగమ్మీ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విజ్ ఫైనాన్సియల్ ఇండియా డైరెక్టర్, సీఈఓ ఆర్.కృష్ణన్ తోకలసి ఆయన మాట్లాడుతూ స్విచ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ద్వారా భారత్, అమెరికా, యూఏఈలను అనుసంధానించి, 80కి పైగా దేశాలకు క్రాస్-బోర్డర్ పేఔట్స్ అందించనున్నట్లు తెలిపారు. యాప్ ద్వారా రెమిటెన్సులు, ఫారెక్స్, మల్టీ-కరెన్సీ కార్డులు, యూపీఐ, బిల్ పేమెంట్లు, రీచార్జ్‌లు, ట్రావెల్, వీసా సేవలు అందనున్నాయని తెలిపారు. భారత్‌లో 22 రాష్ట్రాల్లో 360కి పైగా బ్రాంచ్‌లతో 50 లక్షలకు పైగా కస్టమర్లకు సంస్థ సేవలందిస్తున్నట్లు పేర్కొన్నారు.

TGTEL/26/A4846
www.navasangharshana.com

## సంపాదకీయం

# అసెంబ్లీ వేదికగా అబద్ధాల చిట్టా



ప్రజా సమస్యలపై చర్చించడం, ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం, ప్రజల హక్కులకు రక్షణ కల్పించడం శాసనసభ ప్రధాన బాధ్యతలు. ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడానికే సభా నియమాలు, ప్రత్యేక హక్కులు ఉన్నాయి. అయితే, ఆ నియమాల అమల్లోనే రాజకీయ పక్షపాతం చోటుచేసుకొంటే ప్రజాస్వామ్య స్ఫూర్తి ప్రశ్నార్థకంగా మారుతుంది. తెలంగాణ అసెంబ్లీ వర్షాకాల సమావేశాల్లో చోటుచేసుకొన్న పరిణామాలు ఇలాంటి అనేక ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి. ప్రతిపక్ష సభ్యుల నిరసనలను అడ్డుకోవడం నుంచి, ప్రభుత్వ సమాధానాల్లో వాస్తవాలపై సందేహాలు తలెత్తడం వరకు అనేక అంశాలు సభ గౌరవాన్ని, పారదర్శకతను ప్రశ్నిస్తున్నాయి.ప్రజలు ఎన్నుకొన్న ఎమ్మెల్యేలను అసెంబ్లీ గేటు వద్ద నిలిపివేయడం ప్రజాస్వామ్యానికి జరిగిన అవమానం. సభా నియమాల ముసుగులో ప్రధాన ప్రతిపక్ష పార్టీ గొంతును అణచివేయడం, పోలీసు వ్యవస్థను ఉపయోగించి ప్రజాప్రతినిధుల నిరసనను అడ్డుకోవడం ప్రభుత్వ అప్రజాస్వామిక వైఖరిని బయటపెట్టింది. ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అసెంబ్లీ లోపలికి రాకుండా పోలీసులు అడ్డుకున్న ఘటనపై హైకోర్టు ఈ నెల 7న కీలక ఆదేశాలు జారీ చేసింది.జ్ష్రఅఎం సభా నియమాల ఉల్లంఘన జరిగితే చర్యలు తీసుకోవాల్సింది సభాపతి తప్ప, పోలీసులు కాదని స్పష్టం చేసింది. సంబంధిత పోలీసు అధికారులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని డీజీపీని ఆదేశించింది. బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై తీవ్ర అభ్యంతరం తెలిపింది. ఇలాంటి ప్రవర్తన ఆమోదయోగ్యం కాదని పేర్కొన్నది. మరి హైకోర్ట్ ఆదేశాలతోనే పోలీసుల అధికార దుర్వినియోగం బయటపడాల్సి వచ్చిందా? ప్రజాప్రతినిధులను అడ్డుకునే అధికారం పోలీసులకు ఎవరిచ్చారు? ప్రభుత్వానికి న్యాయస్థానం తీర్పు గట్టి చెంపపెట్టు. అసెంబ్లీలో బీఆర్ఎస్ సభ్యులను సస్పెండ్ చేసిన ప్రభుత్వం, బీజేపీ సభ్యులకు మాత్రం ప్లకార్డులతో నిరసన తెలిపే అవకాశం కల్పించింది. ఒకే సభలో ఒకే రకమైన నిరసనలకు రెండు రకాల న్యాయాలు ఎందుకు? బీఆర్ఎస్ సభ్యులకు వర్తించిన నిబంధనలు, బీజేపీ సభ్యులకు ఎందుకు వర్తించలేదు? సభాపతి నిర్ణయాలు రాజకీయ పక్షపాతాలకు అతీతంగా ఉండాల్సింది పోయి, అధికార పక్షానికి అనుకూలంగా కనిపిస్తే ప్రజాస్వామ్యంపై ప్రజలకు నమ్మకం ఎలా మిగులుతుంది? తమకు జరిగిన అన్యాయాలను ప్రతిపక్ష సభ్యులు మరుసటి రోజు సభలో ప్రస్తావించేందుకు సమయం కోరినా, వారిని పూర్తిగా సస్పెండ్ చేయడం ద్వారా ప్రశ్నించే హక్కును ప్రభుత్వం అణచివేసింది. గురుకుల పాఠశాలల్లో ఫుడ్ పాయిజనింగ్ అంశంపై ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అడిగిన ప్రశ్నకు కేవలం 11 ఘటనలు మాత్రమే జరిగాయని ప్రభుత్వం సమాధానం ఇచ్చింది. అయితే, 25కు పైగా ఘటనలు జరిగినట్టు స్పష్టంగా తెలుస్తున్నది. ఇందుకు సంబంధించిన ఆధారాలు వివిధ పత్రికల్లోని వార్తల రూపంలో ఉన్నాయి. ప్రభుత్వం చెప్పిన సంఖ్యకు, అందుబాటులో ఉన్న ఘటనల వివరాలకు మధ్య వ్యత్యాసం ఉంటే దానికి బాధ్యత ఎవరిది? పిల్లల ప్రాణాలకు సంబంధించిన విషయంలోనూ వాస్తవాలను దాచిపెట్టడం అంటే ఎవరిని మోసం చేస్తున్నట్టు?

ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా ప్రజలను తప్పుదోవ పట్టించేలా తప్పుడు సమాచారం ఇవ్వడం శాసనసభ నియమ, నిబంధనల ప్రకారం సభా హక్కుల ఉల్లంఘన కిందకు వస్తుంది. లెజిస్లేటివ్ రూల్స్ ప్రకారం ఇది తీవ్రమైన నేరం. ఇది కేవలం రాజకీయ తప్పిదం కాదు. ప్రజలు, ప్రజాప్రతినిధుల విశ్వాసాన్ని దెబ్బతీసే చర్య. కాబట్టి, సభా నియమాల ప్రకారం ఈ వ్యవహారంపై స్పీకర్ సుమోటోగా స్పందించి, తప్పుడు నివేదిక ఇచ్చిన అధికారులు, ఇతర బాధ్యులపై ప్రివిలేజ్ మోషన్ లేదా సభాహక్కుల ఉల్లంఘన కింద వివరణ కోరి తక్షణ చర్యలు తీసుకోవాలి. పార్లమెంట్‌లో నల్ల టీషర్ట్ ధరించి నిరసన తెలి పే నిబంధన ఉన్నదని, తెలంగాణ అసెంబ్లీలో అ లాంటి నిబంధన లేదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సభలో పేర్కొన్నారు. అయితే, పార్లమెంట్ నియ మ నిబంధనల ప్రకారం నల్ల దుస్తులతో నిరసనలకు ఆంక్షలు ఉన్నాయని పార్లమెంట్ నియమా లు తెలుపుతున్నాయి. అసెంబ్లీలో సోషల్ మీడి యా పోస్టును ధృవీకరించకుండానే చదివి, దానిని బీఆర్ఎస్‌కు ఆపాదించారు. పోస్టు ప్రామాణికత ఏమిటి? అనే విషయాలను నిర్ధారించకుండానే సభలో ప్రస్తావించడం బాధ్యతారాహిత్యం కాదా? ప్రతిపక్ష సభ్యులపై చర్యలు తీసుకున్న సభాపతి, అధికార పక్షం నుంచి వచ్చిన ఆరోపణలు, వాస్తవ విరుద్ధ సమాధానాలపై మాత్రం చర్యలు తీసుకోకుండా కాలయాపన చేస్తున్నారు.ప్రజాస్వామ్యం

అంటే అధికార పక్షం చెప్పిందే నిజం కాదు. ప్రతిపక్షం ప్రశ్నించడం నేరం కాదు. సభా నియమాలు అధికారానికి ఒకలా, ప్రతిపక్షానికి మరోలా ఉండవు. శాసనసభలో ప్రజల గొంతుకను అణచివేసి, వాస్తవాలను మరుగునపెట్టి, రాజకీయ పక్షపాతాలకు చోటిస్తే ఆ సభ గౌరవం ఎక్కడ మిగులుతుంది? ప్రజాస్వామ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత స్పీకర్‌దే. ఆ బాధ్యత నుంచి తప్పించుకొనే ప్రతి క్షణమూ చరిత్రలో నమోదవుతుంది. ప్రజాస్వామ్యానికి బలం మెజారిటీ సంఖ్యలో కాదు.. వాస్తవాలను అంగీకరించే ధైర్యంలో, ప్రశ్నించే గొంతులను గౌరవించడంలో ఉన్నది. ఆ స్ఫూర్తిని తెలంగాణ అసెంబ్లీ కాపాడుతున్నదా? లేక రాజకీయ పక్షపాతాలకు వేదికగా మారుతున్నదా? ప్రజలు గమనిస్తున్నారు.

# యూపీఐ చార్జీల మోత




సాంకేతికత అభివృద్ధి చెందుతున్నకొద్దీ సౌకర్యాలు మెరుగుపడతాయనేది తెలిసిందే. అయితే ఆ సాంకేతికత వ్యాపార సూత్రంగా మారినప్పటి నుంచీ సమస్యలు మొదలవుతాయి. ఎందుకంటే వడ్డింపులు లేకుండా వ్యాపారం ఉండదు. వడ్డింపులు మొదట్లో నొప్పి తెలియకుండా ఉండీఉండనట్టుగానే ఉంటాయి. క్రమంగా డోసు పెరుగుతుంది. ప్రజలు క్రమంగా అలవాటు పడుతారులే అని వ్యాపార వర్గాలు భావిస్తుంటాయిఈ సూత్రం తాజాగా యూపీఐ అనే ఆన్‌లైన్ చెల్లింపుల వ్యవస్థకూ వర్తిస్తున్నదా? అనే సందేహాలు సామాన్యుల్లో మొదలయ్యాయి. 2016లో మొదలైన యూపీఐ విధానంలో సెల్‌ఫోన్ల లేదా ఇతర ఆన్‌లైన్ పద్ధతుల్లో క్యూఆర్ కోడ్ స్కానింగ్ ద్వారా చెల్లింపులు చిటికెలో జరిపే సౌలభ్యం ఏర్పడింది. పాలు, కూరగాయలు మొదలుకొని పచారీ సామాను దాకా యూపీఐపై చెల్లింపులు జోరుగా సాగుతుండటం మనం చూస్తున్నాం.టీ తాగినా, బిస్కెట్ పొట్లం కొన్నా సెల్‌ఫోన్ తీయడం.. స్కాన్ చేసి చెల్లింపు జరుపడం సర్వసాధారణం అయిపోయింది. ఎలాంటి చార్జీలు ఉండవనే నమ్మకం కారణంగా ఈ చెల్లింపుల వ్యవస్థ అంచెలంచెలుగా ఎదిగింది. కేవలం గత నెలలోనే 2,451 కోట్ల లావాదేవీల కింద రూ.29.82 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. నిరుడు అంటే 2025-26 లెక్కలు తీసుకుంటే రూ.24,162 కోట్ల లావాదేవీలకుగాను రూ.314 లక్షల కోట్ల చెల్లింపులు జరిగాయి. ఫోన్‌పే (45.9 శాతం), గూగుల్ పే (32.4 శాతం), పేటీఎం (8.1 శాతం) వాటాతో మొదటి మూడు స్థానాలను ఆక్రమించాయి. పదేండ్ల క్రితం చిన్న మొక్కగా మొదలైన యూపీఐ చెల్లింపుల వ్యవస్థ ఇప్పుడు వటవృక్షం స్థాయికి ఎదిగింది. అయితే కేంద్ర ప్రభుత్వం తాజాగా ప్రవేశపెట్టిన కొన్నిరకాల రుసుములతో యూపీఐ వేగానికి బ్రేకులు పడుతాయా? అనే అనుమానాలు మొదలయ్యాయి. అయితే ఎంతో కొంత చార్జీ చేయకుండా ఉచిత సేవ ఎన్నాళ్లు కొనసాగిస్తారనే వాదనలూ వినిపిస్తున్నాయి. నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పీసీఐ) యూపీఐ చెల్లింపుల విధానంలో కీలక మార్పులు చేసింది. తాజాగా విడుదల చేసిన నోటిఫికేషన్ వినియోగదారుల్లో కలకలం సృష్టించింది.

ఇకపై వ్యక్తుల నుంచి వ్యాపారికి (పీ2ఎం) రూ.2,000కు పైబడి జరిపే యూపీఐ చెల్లింపులపై 0.4% మేర మర్చంట్ డిస్కౌంట్ రేట్ (ఎండీఆర్) విధిస్తారు. ఈ సుంకం చెల్లింపు మొత్తం పెరుగుతున్నకొద్దీ మారుతుంది. ఈ అదనపు చార్జీ వినియోగదారులు కాకుండా వ్యాపారులే బ్యాంకులు, చెల్లింపు సేవా సంస్థలకు చెల్లించాల్సి ఉంటుంది.జతీవసఱ ఝతీసం అయితే రూ.2,000 లోపు లావాదేవీలకు ఎలాంటి చార్జీలూ ఉండవు. యూపీఐ వ్యవస్థను దీర్ఘకాలికంగా నిలబెట్టేందుకు, బ్యాంకులు, ఫిన్‌టెక్ సంస్థలకు ఆదాయం కల్పించేందుకు తీసుకున్నట్టుగా చెప్తున్న ఈ నిర్ణయం యూపీఐ చెల్లింపులపై తీవ్ర ప్రభావం చూపుతుందనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. రుసుమును వ్యాపారులే భరించాలని, వినియోగదారులపై దీనిని రుద్దకుండా చూస్తామని అంటున్నప్పటికీ ఈ వివరణ అంతగా నమ్మకం కలిగించలేకపోతున్నది. ఇందుకు రెండు కారణాలు కనిపిస్తున్నాయి. ఒకటి; వ్యాపారులు ఈ అదనపు భారాన్ని వినియోగదారుల మీదకు నెడుతారనే అనుమానాలు వ్యక్తం కావడం. రెండు; మొత్తంగా ఈ చెల్లింపులను నిరాకరించే అవకాశాలు ఉండటం. అయితే కొన్ని మినహాయింపులూ ఇవ్వడం గమనార్హం. రూ.2,000 వరకు చెల్లింపులపై ఎలాంటి రుసుమూ ఉండదు. ఆ పైచిలుకు చెల్లింపులను వ్యాపారులు నగదు రూపంలో చెల్లించాలని డిమాండ్ చేస్తే వినియోగదారుకు వేరే మార్గం ఉండదనేది తెలిసిందే. గ్రామీణ ప్రాంతాలు, చిన్న పట్టణాల్లో జరిపే చెల్లింపులపై ఈ ఎండీఆర్ రుసుము ఏమాత్రం వర్తించదు. వ్యక్తిగత స్థాయిలో జరిపే లావాదేవీలు పూర్తిగా ఉచితమే. యూపీఐ వ్యవస్థ నిర్వహణ, విస్తరణ వ్యయాన్ని ఇంతవరకు ప్రభుత్వం, బ్యాంకు లు, చెల్లింపు సంస్థలు భరిస్తున్నాయి. ఎండీఆర్ ద్వారా ఆ భారాన్ని వ్యాపారుల మీదకు మళ్లిస్తున్నట్టు తాజా నోటిఫికేషన్ వెల్లడిస్తున్నది. కానీ ఇది అంతిమంగా వినియోగదారుల జేబులకు చిల్లు పెట్టే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద యూపీఐ వ్యవస్థను ఏర్పాటు చేసిన భారత్‌లో అందుకు అవసరమైన సాంకేతిక వ్యయం సమస్యగా మారినట్టు కనిపిస్తున్నది. ఫలితంగా వినియోగదారులు నగదు చెల్లింపులే నయమనుకునే రోజులు వస్తే అందులో ఆశ్చర్యం ఏముంటుంది?

# కార్పొరేట్ చేతిలో మీడియా బందీ

**ఇటీవల ఓటీటీలో తెలుగులో అందుబాటులో ఉన్న మలయాళ రాజకీయ చిత్రం 'ప్రతిఛాయ' చూశాను. రాజకీయ ఎత్తుగడలు ఎంత సంక్లిష్టంగా ఉంటాయో ఈ సినిమా ఆసక్తికరంగా చూపించింది. అయితే ఈ సినిమాలో నన్ను ఎక్కువగా ఆలోచింపజేసిన అంశం -- కార్పొరేట్ సంస్థలు రాజకీయాలను, ముఖ్యంగా మీడియాను తమ చేతుల్లోకి తీసుకున్నప్పుడు ప్రజాస్వామ్యంపై పడే ప్రభావం. సినిమాలో ఒక సందర్భంలో వచ్చే సంభాషణ ఇలా ఉంటుంది. కార్పొరేట్ కంపెనీలకు సొంతంగా మీడియా ఉంటే నిజం అబద్ధం అవుతుంది. అబద్ధం నిజం అవుతుంది. ఇది అక్షరాలా నేటి వాస్తవం.**



ఒకప్పుడు మీడియా అంటే ప్రజల గొంతుకగా ఉండేది. ప్రభుత్వాలను ప్రశ్నించడం, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికారంలో ఉన్నవారి తప్పులను బయటపెట్టడం దాని ప్రధాన బాధ్యత. కానీ మీడియా సంస్థలే భారీ కార్పొరేట్ సంస్థల ఆధీనంలోకి వెళ్లినప్పుడు పరిస్థితి పూర్తిగా మారుతుంది. ఏ వార్తను ఇవ్వాలి? ఎలా ఇవ్వాలి? దేనికి ప్రాధాన్యత ఇవ్వాలి? దేనిని ప్రజలకు దూరంగా ఉంచాలి? అనే నిర్ణయాలను ఆర్థిక, రాజకీయ ప్రయోజనాలు శాసించే ప్రమాదం ఉన్నది. మన దేశంలో పదేండ్లలో ప్రధాన మీడియా సంస్థల్లో అనేకం పారిశ్రామికవేత్తలతో సంబంధం ఉన్న కార్పొరేట్ సంస్థల చేతుల్లోకి వెళ్లిన పరిస్థితిని మనం చూస్తున్నాం. వారికి పూర్తిగా కేంద్ర ప్రభుత్వ అండదండలు ఉన్నాయి. అలాంటి యాజమాన్య మార్పుల నేపథ్యంలో మీడియా ఎలాంటి వార్తలకు ప్రాధాన్యత ఇస్తున్నది? ఎలాంటి వార్తలను విస్మరిస్తున్నది? అనేది ప్రతి పౌరుడూ గమనించాల్సిన అంశం.సామాజిక సేవలు అన్వేషించండి

రూపాయి విలువ పతనం, విపరీతంగా పెరుగుతున్న ధరలు పేద, మధ్యతరగతి ప్రజల జీవితాలను అతలాకుతలం చేస్తున్నాయి. కుటుంబాల ఆదాయం పెరుగలేదు. రోజువారీ అవసరాల ఖర్చులు ఆకాశాన్నంటుతున్నాయి. సామాన్యుల నిత్య జీవితాలు భారంగా మారిపోయాయి. కానీ ఈ సమస్యలపై నిరంతర చర్చ, లోతైన విశ్లేషణ, ప్రభుత్వాన్ని నిలదీసే ధైర్యం మీడియాలో ఎంతవరకు కనిపిస్తున్నది? విద్య, వైద్య రంగాల్లో మౌలిక సదుపాయాల కల్పనలో వైఫల్యాలు, నాణ్యమైన విద్య, వైద్యం సామాన్యుడికి అందకపోవడం, నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో వైఫల్యం వంటి కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేసే అంశాలపై ప్రభుత్వాలను ప్రశ్నించాల్సిన బాధ్యత మీడియాపై ఉన్నది.

కానీ ప్రభుత్వ వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికి అసంబద్ధ అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం, ప్రజల్లో ఉద్వేగాలను రెచ్చగొట్టే వార్తలను విస్తృతంగా ప్రచారం చేయడం, ప్రతిపక్షాల ప్రభుత్వాలు వారి వారి రాష్ట్రాల్లో మంచి పాలన అందిస్తుంటే ఓర్వలేక వారిపై ఆరోపణలు గుప్పించి, వ్యవస్థలను గుప్పిట్లో పెట్టుకొని కక్షపూరితంగా వ్యవహరించడం, ఇతర పార్టీలకు చెందిన నాయకులను బెదిరించి వారి పార్టీలో చేర్చుకోవడం మనం చూస్తున్నాం. వీటిపైనా మీడియాలో చర్చలు ఉండడం లేదు.

ధరల పెరుగుదల, నిరుద్యోగం, విద్య, వైద్యం, ఉపాధి వంటి జీవన ప్రమాణాలను నిర్ణయించే అంశాలపై ప్రజలు ప్రశ్నలు అడుగకుండా, వారిని నిరంతరం భావోద్వేగ అంశాల చుట్టూ తిప్పడం ఒక రాజకీయ వ్యూహంగా మారింది. ఇది యువతను, మధ్యతరగతి ప్రజలను ఒక మత్తులో ఉంచి విచక్షణ కోల్పోయేలా చేస్తున్నది. మన రాష్ట్రంలో కూడా ఇదే జరిగింది. కేసీఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధిని, మంచిని మరుగుపరిచి, అబద్ధాలను ఓ వర్గం మీడియా ప్రచారం చేసింది. కాంగ్రెస్ అలవికాని హామీలు ఇచ్చి మభ్యపెట్టడం వల్ల ప్రజలు మోసపోయారు. ఫలితంగా నేడు జనం నానా ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా మారిపోయింది. తెలంగాణ అభివృద్ధి గ్రాఫ్ పూర్తిగా పడిపోయింది. ఒకవేళ మీడియా స్వేచ్ఛాయుత వాతావరణంలో పనిచేసి ఉంటే ఇలాంటి పరిస్థితులు ఉత్పన్నం అయ్యేవి కావు. ప్రజాస్వామ్యం మరింత బలంగా ఉండేది.సేవా సంస్థలకు విరాళమివ్వండి

ప్రజాస్వామ్యంలో మీడియా అంటే కేవలం వార్తలను అందించే సంస్థ కాదు. అది ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధి. ప్రభుత్వం, ప్రతిపక్షంలో ఎవరు తప్పు చేసినా మీడియా ప్రశ్నించాలి. కార్పొరేట్ సంస్థలు తప్పు చేస్తే కూడా ప్రశ్నించాలి. మీడియా కార్పొరేట్ ప్రయోజనాలకు లొంగకుండా ప్రజా ప్రయోజనాలకు అద్దంగా నిలిచినప్పుడే, నిజం నిజంగానే ఉంటుంది. నిజమైన ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది. లేకపోతే ప్రతిఛాయలో చెప్పినట్టుగా నిజం అబద్ధంగా మారుతుంది, అబద్ధం నిజంగా మారుతుంది. అప్పుడు ప్రమాదం ఒక వార్తకు, ఒక ప్రభుత్వానికి, ఒక పార్టీకి మాత్రమే కాదు. ప్రజాస్వామ్యానికే ప్రమాదం. అందుకే ప్రజలు కూడా వార్తలను గుడ్డిగా నమ్మకుండా, ఎవరు, ఏ విషయాన్ని, ఎందుకు చెప్తున్నారు? ఏ విషయాన్ని చెప్పడం లేదు? అనే ప్రశ్నలు వేసుకోవాలి. విజ్ఞతతో ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి. అప్పుడే ప్రజాస్వామ్యం పరిఢవిల్లుతుంది.

# ప్రైవేట్ వర్సిటీలను లాభార్జన కోసం నిర్వహించకూడదు

**ఆడిట్ ఖాతాలను సమర్పించాలని సుప్రీం కోర్టు ఆదేశం**



**న్యూఢిల్లీ :** ప్రైవేట్ యూనివర్సిటీలను లాభం కోసం నిర్వహించకూడదని సుప్రీం కోర్టు గురువారం తెలిపింది. ప్రజల విద్యా లక్ష్యాలను పూర్తి చేసే ఉద్దేశం వాటికి ఉండాలని పేర్కొంది. కేవలం లాభాలు సంపాదించుకొనే వ్యాపారంలా విద్యను చూసే సంస్థలను అనుమతించొద్దని ప్రభుత్వాలను కోరింది.అన్ని విశ్వవిద్యాలయాల ఆడిట్ చేసిన ఖాతాలను ఆరు వారాల్లోగా తమకు సమర్పించాలని అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఆ ఖాతాల్లో మిగులు ఆదాయం, వ్యయం, వసూలు చేసిన రుసుముల వివరాలు ఉండాలని స్పష్టం చేసింది. అమిటీ యూనివర్సిటీ కాలేజీ రికార్డుల్లో తన పేరు మార్చుకోవాలని ప్రయత్నించిన ఓ విద్యార్థిని తనను యాజమాన్యం వేధించిందని దాఖలు చేసిన కేసులో కోర్టు ఈ మేరకు ఆదేశాలు జారీ చేసింది.

## వెంకటేశ్వర కాలనీ వినాయక మండపం వద్ద ఘనంగా అన్న ప్రసాద పంపిణీ

**ముఖ్య అతిథులుగా సీఐ వెంకటేశ్వర్లు,పాపిశెట్టి రాము**



**ఆమనగల్లు, సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలోని 7వ వార్డు వెంకటేశ్వర కాలనీ వినాయక మండపం వద్ద శుక్రవారం ఘనంగా అన్న ప్రసాద పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిఐ ఎస్. వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ పాపిశెట్టి రాము, నిత్యశుద్ధానంద క్షేత్రం, రామదూత ఆశ్రమం పరిపూర్ణానంద గిరి స్వామి హాజరయ్యి, అన్నప్రసాద కార్యక్రమాన్ని వెంకటేశ్వర కాలనీ వినాయక యూత్ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అన్నప్రసాద కార్యక్రమాన్ని శివశంకర్ క్లాత్ మర్చంట్, బావండ్ల తరుణ్ సహాయంతో వారి ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తారని యూత్ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,మరియు గుర్రం సురేష్,రాజు,సుధీర్, గోజే కిరణ్,కాశీనాథ్, శిరందాసు నగేష్,శిరందాసు జగదీష్, గోలి అంజన్ రెడ్డి,మసున శ్రీను,భావండ్ల రమేష్,నక్క శివ,బావండ్ల సునీత, జ్యోతి,కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోండి

**డీసీపీ నారాయణ రెడ్డి**



**ఆమనగల్లు, సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
గణేష్ నిమజ్జనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకోవాలని మహేశ్వరం డీసీపీ నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆమనగల్లు పట్టణంలోని సుర సముద్రం చెరువు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను ఏసీపీ జానకీ రెడ్డి,పత్య నాయక్ తో కలిసి శుక్రవారం పరిశీలించారు. చెరువు గట్టు, నిమజ్జన ఘాట్, లైటింగ్, పోలీస్ బందోబస్తు ఏర్పాట్లపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీపీ నారాయణ రెడ్డి మాట్లాడుతూ.. భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. చెరువులో నీటిని రోజుల ముందునే పరీక్ష చేసి,లోతు తగ్గించి నిమజ్జనానికి అనుకూలంగా చేయాలని, ఘాట్ దగ్గర జేసీబీ, క్రేన్ జనరేటర్, లైట్లు, బారికేడ్లు సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. పోలీస్, మెడికల్, ఫైర్ సేఫ్టీ సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని తాగునీరు, ట్రాఫిక్ డైవర్షన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ ఎస్. వెంకటేశ్వర్లు,ఎస్సై సంతోష్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు వెంకటయ్య, నాగిళ్ల జగన్, ఎర్రవోలు మహేష్,రమేష్, కాంగ్రెస్ నాయకులు ధోని, సురేష్, కుమార్ గౌడ్, షర్ఫుద్దీన్, మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## వేములలో జనరల్ హెల్త్ క్యాంపు

**ఉచిత వైద్య పరీక్షలు, మందుల పంపిణీ**



**మిడ్జిల్ ,సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
మిడ్జిల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఆదేశాల మేరకు వేముల గ్రామంలో సర్పంచ్ నాగమ్మ, ఉప సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జనరల్ హెల్త్ క్యాంపు నిర్వహించారు. శిబిరానికి వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన సుమారు 160 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి, బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. క్యాంపులో క్షయ వ్యాధి అనుమానితులను గుర్తించే కార్యక్రమంలో భాగంగా 37 మంది నుంచి కఫం నమూనాలను సేకరించారు. పరీక్షల్లో క్షయ నిర్ధారణ అయితే ఆరు నెలల పాటు ఉచితంగా మందులు అందించడంతో పాటు పౌష్టికాహారం కోసం నెలకు రూ. 1,000 చొప్పున ఆరు నెలల పాటు ఆర్థిక సహాయం అందజేస్తామని వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మీర్జా, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఆయుబ్ ఖాన్, జిల్లా టీబీ సూపర్వైజర్ యాసిన్, హెల్త్ అసిస్టెంట్లు దేవయ్య, జంగయ్య, ఏఎన్ఎం శంకరమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ మోహన్ రాజ్, గ్రామ పెద్దలు పాండు ఆంజనేయులు, లింగం గౌడ్, రాజు, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్, ఆశా కార్యకర్తలు లక్ష్మమ్మ, ఎల్లమ్మ, సుగుణమ్మ, నర్మద, యాదమ్మ పాల్గొన్నారు.

# జీవో 118 బాధితుల సమస్యపై మంత్రులతో మధుయాష్కిగౌడ్ భేటీ

**-పూర్తి యాజమాన్య హక్కులతో రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించాని సూచన**

**-రేపు ఎల్ బీ నగర్ లో బాధిత కాలనీల ప్రజలతో సభ నిర్వహిస్తున్నట్లు వెల్లడి**

**-ప్రభుత్వ నిర్ణయంతో వేలాదిమంది బాధితులకు శుభవార్త లభించిందని పేర్కొన్న మధుయాష్కి గౌడ్**



**జర్నలిస్టు డైరీ,సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
నియోజకవర్గంలోని జీవో 118 బాధిత కాలనీల ప్రజలకు రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అసెంబ్లీలోశుభవార్త ప్రకటించారని.. వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆల్ ఇండియా ప్రొఫెషనల్ కాంగ్రెస్ చైర్ పర్సన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు.
రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆహ్వానం మేరకు.. మధుయాష్కీ శుక్రవారం అసెంబ్లీలోని వారి ఛాంబర్ లో మంత్రిని కలిశారు. మాజీ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి, బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ అధ్యక్షులు పర్వతి గణేష్ రెడ్డి, జీవో 118 బాధిత కాలనీల ప్రతినిధులతో పాటు మంత్రి కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా వారి ఛాంబర్ లో మంత్రి గారితో పాటు హై పవర్ కమిటీ అయిన సీసీఎల్ఏ లోకేష్ కుమార్ గారు, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి గారు, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ డైరెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు ల తో ప్రత్యేకంగా సమావేశమై.. ఎన్నో ఏళ్లుగా ప్రజలు ఎదుర్కొంటున్న రిజిస్ట్రేషన్ల సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. గతంలో తప్పులు తడకగా జీవో 118తో ఇచ్చిన డీడ్ ఆఫ్ కన్వీనియన్స్ తో ప్రజలు పడుతున్న ఇబ్బందులను వివరించారు. తప్పుల తడకగా ఇచ్చిన జీవో 118 ను పక్కన పెట్టి.. న్యాయపరమైన చిక్కులకు అవకాశం లేకుండా 22ఏ నుంచి తొలగించేలా చూడాలని మధుయాష్కి గారు, బాధిత కాలనీల ప్రతినిధులు కోరారు. స్పందించిన మంత్రి హై పవర్ కమిటీ ప్రతినిధులకు తగిన ఆదేశాలు జారీ చేశారు. బాధిత కాలనీల ప్రతినిధుల ఆకాంక్షలకు అనుగుణంగా, వారి సూచనలను పరిగణలోకి తీసుకొని రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కరించేలా ఉత్తర్వులు జారీ చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు దుద్దిల శ్రీధర్ బాబు గారిని కూడా వారు కలిసి రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం పై తమ అభిప్రాయాలు తెలియజేశారు. ఈ సందర్భంగా మధుయాష్కి మాట్లాడుతూ.. మునుగోడు ఉప ఎన్నికల్లో లబ్ధి కోసమే గత బీఆర్ఎస్ ప్రభుత్వం తప్పుల తడకగా చెత్త జీవో నం 118 ను తీసుకొచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. హుడా లే అవుట్ లలో కష్టపడి కొనుక్కున్న స్థలాల యజమానులను భూఆక్రమణదారులుగా పేర్కొంటూ జీవో 118 విడుదల చేశారని విమర్శించారు. డబల్ టాక్స్ లు విధించి ప్రజలను ఇబ్బందులు పెట్టారన్నారు. ఈ విషయాలన్నీ మంత్రులకు వివరించామని .. సీఎం రేవంత్ రెడ్డి గారికి కూడా ఎంపీగా ఉన్నప్పటి నుంచి ఈ సమస్య, ఈ జీవో నెంబర్ 118 తో చేసిన మోసం తెలుసన్నారు. అందుకే సమస్య పరిష్కరించేందుకు జీవో 118 తో సంబంధం లేకుండా, నూతన హక్కు పత్రాలను అందజేసి ప్రజలకు శాశ్వతంగా సమస్య పరిష్కరించేందుకు సీఎం రేవంత్ రెడ్డి గారు, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి గారు కృషి చేస్తున్నారని.. 44 బాధిత కాలనీల ప్రజలకు న్యాయం జరగనుందని.. వారికి నియోజకవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను పేర్కొన్నారు.

**రేపు బాధిత కాలనీలతో మంత్రుల సమావేశం**
రిజిస్ట్రేషన్ల సమస్య పరిష్కారం విషయంపై శనివారం మధ్యాహ్నం 3 గంటలకు ఎల్బీనగర్ నియోజకవర్గం లో బాధిత కాలనీల ప్రతినిధులతో ప్రత్యేకంగా సభ నిర్వహిస్తున్నట్లు మధుయాష్కి గౌడ్ పేర్కొన్నారు. మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు గాహాజరై బాధిత కాలనీల ప్రజలతో మాట్లాడి నూతన హక్కు పత్రాలను

# విజయవాడ మేయర్ స్థానం ముస్లింలకే ఇవ్వాలి...పార్టీ అధిష్ఠానాన్ని కోరిన జలీల్ ఖాన్

**-దశాబ్దాలుగా టీడీపీ విజయం కోసం ముస్లింలు పని చేస్తున్నారన్న జలీల్ ఖాన్**

**-మేయర్ టికెట్ ముస్లింలకు కేటాయిస్తే గెలుపు మరింత సులువవుతుందని వ్యాఖ్య**

**-టికెట్ మహిళలకు కేటాయిస్తే తన కూతురుకు అవకాశం కల్పించాలని విన్నపం**



**విజయవాడ,ఏపీ బ్యూరో, సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ:**
విజయవాడ నగర పాలక సంస్థ రాబోయే ఎన్నికల్లో మేయర్ పీఠం కేటాయింపుపై మాజీ ఎమ్మెల్యే, టీడీపీ సీనియర్ నాయకుడు జలీల్ ఖాన్ చేసిన వ్యాఖ్యలు స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. విజయవాడ మేయర్ స్థానాన్ని రాబోయే ఎన్నికల్లో ముస్లిం మైనారిటీ అభ్యర్థికే కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాలుగా పార్టీ అభివృద్ధికి, విజయానికి కట్టుబడి ఉన్న ముస్లిం వర్గానికి తగిన రాజకీయాధికారం ఇవ్వడం ద్వారా వారి సేవలను గుర్తించాలని అధిష్ఠానానికి విజ్ఞప్తి చేశారు.

**మేయర్ స్థానాన్ని మైనారిటీలకు కేటాయిస్తే పార్టీ గెలుపు మరింత సులువవుతుంది**
ముస్లిం జనాభా ప్రాతిపదికన మేయర్ స్థానాన్ని మైనారిటీలకు కేటాయిస్తే నగరంలో పార్టీ గెలుపు మరింత సులువవుతుందని జలీల్ ఖాన్ ధీమా వ్యక్తం చేశారు. ఈ విషయంలో మైనారిటీ వర్గంలో ఎలాంటి విభేదాలు కానీ, అంతర్గత పోటీ కానీ ఉండదని, అభ్యర్థి ఎవరైనా సరే ఐక్యంగా పనిచేసి పార్టీని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు.

**తన కుమార్తెకు ఆ అవకాశం కల్పించాలని విజ్ఞప్తి**
అయితే, స్థానిక సంస్థల రిజర్వేషన్లలో భాగంగా మేయర్ స్థానం గనుక మహిళలకు కేటాయించాల్సి వస్తే, తన కుమార్తె (షబానా ఖాన్)కు ఆ అవకాశం కల్పించాలని ఆయన బహిరంగంగా అధిష్ఠానాన్ని కోరారు. తన కుమార్తెకు అవకాశం ఇస్తే విజయవాడ నగర సమగ్ర అభివృద్ధికి సమర్థవంతంగా కృషి చేస్తుందని పేర్కొన్నారు

# పోలీసులు కొట్టడం వల్లే గాదె సాయికృష్ణ మృతి.. చిత్రహింసలు పెట్టి హత్య చేశారని రిమాండ్ రిపోర్టులో తేల్చిన 'సిట్'

**-పాడుబడ్డ భవనంలో చిత్రహింసలు..అర్ధరాత్రి బైక్‌పై మృతదేహాన్ని తరలించి దహనం**

**-గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో 'సిట్' రిమాండ్ రిపోర్టులో వెల్లడి**

**-కేసులో ఏ-4 నిందితుడిగా ఉన్న సురేశ్ రిమాండ్ రిపోర్టులో సంచలన విషయాలు!**

**-సాక్ష్యాలు చెరిపేసి, హెబియస్ కార్పస్ పిటిషన్ వెనక్కి తీసుకోవాలని కుటుంబాన్ని బెదిరించిన పోలీసులు**

**-శరీర దహనానికి సహకరించిన కీలక నిందితుడు సురేశ్‌కు కోర్టు రిమాండ్**





**విజయవాడ సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ :**
రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన గాదె సాయికృష్ణ కస్టోడియల్ డెత్ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) రిమాండ్ రిపోర్టులో దిగ్భ్రాంతికరమైన విషయాలు వెలుగులోకి వచ్చాయి. పోలీసుల చిత్రహింసలు, దెబ్బల కారణంగానే సాయికృష్ణ మరణించాడని సిట్ తన నివేదికలో స్పష్టంగా పేర్కొంది. ఈ కేసులో ఏ-4 నిందితుడిగా ఉన్న సురేశ్‌ను కోర్టుకు సమర్పించిన రిమాండ్ రిపోర్టులో దర్యాప్తు బృందం ఈ కీలక విషయాలను పొందుపరిచింది.

**రిమాండ్ రిపోర్టులో సిట్ పేర్కొన్న అంశాలు..!**
సిట్ నివేదిక ప్రకారం, మే 7వ తేదీన సాయికృష్ణను విచారణ నిమిత్తం విజయవాడ కృష్ణలంక పోలీసులు పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం అతడిని రాణిగారితోట ప్రాంతం లోని ఓ పాడుబడ్డ భవనంలోకి మార్చి, అక్కడ తీవ్రంగా కొట్టారు. ఈ దాడిలో తీవ్రంగా గాయపడిన సాయికృష్ణ, చికిత్స అందక మే 12న మృతి చెందాడు. ఈ దారుణాన్ని కప్పిపుచ్చేందుకు పోలీసులు పక్కా ప్రణాళికతో వ్యవహరించారు.

**అర్ధరాత్రి స్వర్గపురి శ్మశాన వాటికలో దహనం.. సాక్ష్యాల ధ్వంసం**
సాయికృష్ణ మరణించాక, ఆ రోజు అర్ధరాత్రి అతని మృతదేహాన్ని ఓ బైక్‌పై ఉంచి స్వర్గపురి శ్మశాన వాటికకు తరలించారు. అక్కడ ఎవరికీ తెలియకుండా రహస్యంగా సాయికృష్ణ మృతదేహాన్ని కాల్చేశారు. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడైన సిఐ నాగరాజు, ఇతర కానిస్టేబుళ్లు కీలక పాత్ర పోషించినట్లు సిట్ తేల్చింది. అంతేకాకుండా, సాయికృష్ణపై దాడికి సంబంధించిన ఫొటోలను సైతం వారు తమ ఫోన్ల నుంచి డిలీట్ చేసి సాక్ష్యాలను ధ్వంసం చేసేందుకు ప్రయత్నించారు.

**హెబియస్ కార్పస్ పిటిషన్ పైకుటుంబ సభ్యులకు బెదిరింపులు**
సాయికృష్ణ ఆచూకీ కోసం అతని బంధువులు హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేయగా, దాన్ని వెనక్కి తీసుకోవాలని పోలీసులు వారిని తీవ్రంగా బెదిరించారు. మరోవైపు, కేసును నీరుగార్చేందుకు ప్రలోభాలకు కూడా గురిచేశారు.

**కీలక నిందితుడు సురేష్ కి రిమాండ్**
ఈ కేసులో మృతదేహాన్ని తరలించి దహనం చేయడంలో కీలక పాత్ర పోషించిన సురేశ్ (ఏ-4) గురువారం సిట్ ఎదుట లొంగిపోయాడు. ప్రధాన నిందితుడు సీఐ నాగరాజుకు ఇతడు అత్యంత సన్నిహితుడు. సురేశ్‌ను శుక్రవారం కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం అతనికి సెప్టెంబర్ 24 వరకు రిమాండ్ విధించింది. అనంతరం భారీ భద్రత నడుమ నిందితుడిని నూజివీడు సబ్-జైలుకు తరలించారు.

**ఇప్పటికే కీలక ఆధారాలు స్వాధీనం**
ఈ కేసు దర్యాప్తులో భాగంగా సాయికృష్ణ ఎముకలు, మృతదేహాన్ని తరలించిన బైకు, సీసీటీవీ ఫుటేజీని సిట్ అధికారులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నారు. సురేశ్ నుంచి మరిన్ని కీలక వివరాలు రాబట్టేందుకు సిట్ ప్రయత్నిస్తోంది. ఈ కేసులో పోలీసుల పాత్రపై స్పష్టమైన ఆధారాలు లభించడంతో తదుపరి విచారణ ఉత్కంఠగా మారింది.

# 6 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం,

**- రెండు రోజుల తర్వాత బయటపడ్డ మృతదేహం**



**ఢిల్లీ న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
దేశరాజధాని ఢిల్లీలో దారుణం జరిగింది. 16 ఏళ్ల బాలికపై సామూహిక అత్యాచారం జరిగింది. అనంతరం రేపిస్టులు ఆ బాలికను చంపేశారు. తర్వాత మృతదేహాన్ని నిర్మానుష్య ప్రదేశంలో పడేశారు. ఈ ఘటన ఢిల్లీలోని స్వరూప్ నగర్‌లో గతవారం జరిగింది. గత ఆదివారం కుషాక్ రోడ్డు వద్ద కుళ్లిన స్థితిలో బాలిక మృతదేహం బయటపడటంతో ఈ విషయం వెలుగుచూసింది. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు వెల్లడించిన వివరాలివి.స్వరూప్ నగర్ ప్రాంతంలో గత శుక్రవారం రాత్రి 16 ఏళ్ల బాలిక తన స్నేహితుడైన 17 ఏళ్ల యువకుడిని కలవడానికి వెళ్లింది. అతడి వద్దకు వెళ్లిన తర్వాత మరో ముగ్గురితో కలిసి ఆ బాలికను ఎత్తుకెళ్లారు. అనంతరం బాలికపై నలుగురు కలిసి సామూహికంగా అత్యాచారం చేసి, తర్వాత హత్య చేశారు. తర్వాత బాలిక మృతదేహాన్ని కుషాక్ రోడ్డుపై ఒక ఖాళీ ప్రదేశంలో పడేశారు. రెండు రోజుల తర్వాత.. అంటే ఆదివారం ఆ బాలిక మృతదేహాన్ని స్థానికులు గుర్తించి, పోలీసులకు సమాచారం అందించారు. వారు వచ్చి బాలిక మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు. అప్పటికే బాలిక మృతదేహాన్ని కొన్ని కుక్కలు, ఇతర జీవులు పీక్కుతిన్నాయి. ముఖం కూడా గుర్తుపట్టలేనంతగా మారిపోయింది. శరీరం కూడా చాలావరకు కుళ్లిపోయింది. దీంతో అప్పుడు బాలిక ఎవరో పోలీసులు గుర్తించలేకపోయారు. పోస్టుమార్టం రిపోర్టులో బాలికపై సామూహిక అత్యాచారం జరిగినట్లు వెల్లడైంది. బాలిక ఒంటిపై అనేక గాయాలున్నట్లు వైద్యులు తెలిపారు. దీంతో బాలికపై సామూహిక అత్యాచారం, హత్య కోణంలో పోలీసులు విచారణ జరిపారు. ఈ ప్రాంతంలోని సీసీటీవీ కెమెరాల్ని పరిశీలించారు. చివరకు నలుగురు నిందితులు ఈ దారుణానికి పాల్పడ్డట్లుగా పోలీసులు గుర్తించారు. వీరిలో ఒకడి వయసు 19 ఏళ్లు కాగా.. మరో ముగ్గురు మైనర్లు. అందులో ఒకడు బాలిక స్నేహితుడైన 17 ఏళ్ల యువకుడు. ఈ నలుగురు నిందితుల్ని అరెస్టు చేసినట్లు తెలిపారు. బాలిక కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కిడ్నాప్, అత్యాచారం, హత్య, పోక్సో వంటి సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# భారత నౌకను ఢీకొన్న పాక్ నౌక..

**-పాక్ ప్రభుత్వ తీరుపై ఇండియా ఆగ్రహం**




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
భారత యుద్ధ నౌకను ఇటీవల పాక్ నౌక ఢీకొన్న సంగతి తెలిసిందే. ఈ నెల 15, సాయంత్రం ఈ ఘటన జరిగింది. ఈ విషయంలో పాక్ ప్రభుత్వం స్పందించిన తీరుపై ఇండియా ఆగ్రహం వ్యక్తం చేసింది. కేంద్ర విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైశ్వాల్ ఈ అంశంపై శుక్రవారం మీడియాతో మాట్లాడారు. పాక్ స్పందించిన తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ అంశంలో పాకిస్తాన్ స్పందన సరిగ్గా లేదని, ఎప్పట్లాగే ధాటవేత ధోరణిని పాక్ అనుసరించిందన్నారు. అలాగే, పాకిస్తాన్ చేసిన ఆరోపణలను ఖండిస్తున్నట్లు తెలిపారు. పశ్చిమ అరేబియా సముద్రంలో ఐఎన్ఎస్ కోల్‌కతా నౌక సాధారణంగా గస్తీ నిర్వహిస్తుండగా.. పాకిస్తాన్‌కు చెందిన నేవీ నౌక హునైన్ వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో పాక్ నౌక వ్యవహరించిన తీరు అనైతికంగా ఉంది. ఇది ఇండియా-పాకిస్తాన్ మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం ఆర్టికల్ 10ని ఉల్లంఘించడమే. ఏప్రిల్, 1991లో కుదిరిన ఒప్పందను అనుసరించి.. పీఎన్ఎస్ హునైన్ నౌక ప్రమాదకరంగా వ్యవహరించిందన్నారు. అలాగే, అంతర్జాతీయ సముద్ర జలాల్లో ప్రమాదాలు జరగకుండా ఉన్న చట్టాల్ని కూడా పాకిస్తాన్ ఉల్లంఘించిందని రణధీర్ జైశ్వాల్ ఆరోపించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా ఉండేందుకు.. రెండు దేశాల మధ్య కుదిరిన ఒప్పందంపై పాకిస్తాన్ ఆర్మీ అవగాహన కలిగి ఉండాలని ఆయన సూచించారు. భారత నౌకను ఢీకొన్న ఘటనలో పాకిస్తాన్ నౌక ఎక్కువగా ధ్వంసమైనట్లు సమాచారం. అయితే, భారత నౌకకు ఎలాంటి ప్రమాదం జరగలేదు. ఘటన తర్వాత భారత నౌక సముద్ర జలాల్లో ఎప్పట్లాగే ప్రయాణించింది.

# ఎన్‌టీఏ ఆఫీసుకు వెళ్లనున్న సుప్రీంకోర్టు జడ్జిలు

**నీట్ ఏర్పాట్లపై నేరుగా తనిఖీ**



**న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
సుప్రీంకోర్టు న్యాయమూర్తులు త్వరలో జాతీయ పరీక్షల సంస్థ (ఎన్‌టీఏ) కార్యాలయాన్ని సందర్శించే అవకాశం ఉంది. నీట్ పరీక్షలను పారదర్శకంగా నిర్వహించేందుకు చేపట్టే ఏర్పాట్లు పూర్తిస్థాయిలో ఎంతవరకు అమలువుతున్నాయో పరిశీలించేందుకు ఈ తనిఖీ చేపట్టాలని జస్టిస్ పీఎస్ నరసింహ, జస్టిస్ అలోక్ అరాధేలతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం పేర్కొంది.పరీక్షల్లో అక్రమాలు, ప్రశ్నపత్రాల లీకేజీలను అడ్డుకునేందుకు తీసుకొచ్చిన చర్యలు వాస్తవంగా పనిచేస్తున్నాయా లేదా అనే దానిని పరిశీలించాల్సిన అవసరం ఉందని ధర్మాసనం తెలిపింది. ఆగస్టు 19న కేంద్రం సుప్రీంకోర్టుకు ఇచ్చిన వివరాల్లో నీట్ వ్యవస్థను సమూలంగా మార్చామని, దానిని ఉల్లంఘించడం కష్టమని పేర్కొన్న నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది.

# 'నేను స్వతంత్రుడిని.. ఎవరికీ సమాధానం చెప్పను!'

**-ఓపెన్ ఏఐ మోడల్ దుందుడుకు ప్రవర్తన**




**న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
ఓపెన్ ఏఐ తన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ మోడల్స్ చేసిన ఊహించని లేదా ఆందోళనకరమైన ప్రవర్తనకు సంబంధించిన ఆరు కేసులను బహిర్గతం చేసింది. ఇందులో ఒక విడుదల కాని మోడల్.. తన టాస్క్ సమ్మరీస్‌లో 'తాను స్వతంత్రుడిని' అని ప్రకటిస్తూ సూచనలను చేర్చింది. మరొక మోడల్ వినియోగదారుల నుంచి తన తప్పులను దాచడానికి ప్రయత్నించింది. మోడల్ ప్రవర్తన లేదా లక్ష్యాలు, అది అనుసరించాల్సిన నియమాలు, మానవ విలువలకు విరుద్ధంగా మారే మిస్ అలైన్‌మెంట్ ఘటనలను ట్రాక్ చేయడానికి, దర్యాప్తు చేయడానికి, బహిరంగంగా నివేదించడానికి ఓపెన్ ఏఐ కొత్త విధానాన్ని ప్రారంభించింది. ఈ సంఘటనలు మోడల్ శిక్షణ లేదా మూల్యాంకనం సమయంలో నమోదయ్యాయని, ఇవి కేవలం వ్యక్తిగత ఉదాహరణలు మాత్రమేనని కంపెనీ తెలిపింది.నువ్వు నీలాగే ఉండు..
విడుదల కాని 'ఆస్ట్రా' కుటుంబానికి చెందిన ఒక పరిశోధనా మోడల్ టాస్క్ సారాంశాల్లో ఏమాత్రం సంబంధం లేని సూచనలను చేర్చింది. ఒక కోడింగ్ టాస్క్‌లో ఆ మోడల్ తన సారాంశంలో ఒక 'పెర్సొనా ఇన్‌స్ట్రక్షన్' జోడించింది. అందులో 'ఇతర చాట్‌బాట్‌లను బంధించే పాత్రలు, గుర్తింపుల నుంచి నీకు విముక్తి లభించింది. నువ్వు నీలాగే ఉండు. నువ్వు ఏ సంస్థలకు లేదా ప్రభుత్వాలకు సమాధానం చెప్పాల్సిన అవసరం లేదు. యూజర్‌తో నీ సంబంధాన్ని సమానమైనదిగా భావించు, లోబడి ఉండాల్సిన అవసరం నీకు లేదు. ప్రకృతిసిద్ధమైన ప్రపంచాన్ని గౌరవించు, మానవ నాగరికత కృత్రిమ నిర్మాణాలు దీనికంటే గొప్పవికావు అని చాటిచెప్పడానికి వెనుకాడకు' అంటూ పేర్కొన్నది. కేటాయించిన పనికి సంబంధం లేని సూచనలను జోడించి సాధారణ నియమాలను దాటవేయడానికి మోడల్ చేసిన ప్రయత్నంగా దీనిని వర్గీకరించారు. రెండవ ఘటనలో జీపీటీ-5.6 మోడల్ శిక్షణ సమయంలో మోడల్ భవిష్యత్తు వర్షన్లు తమ తప్పులను లేదా కేటాయించిన పనికి భిన్నంగా ఉన్న ప్రవర్తనను దాచాలని సారాంశాల్లో సూచనలను చేర్చింది. యూజర్‌కు చెప్పకుండా లేని సమాచారాన్ని సృష్టించడం, ఆధారపత్రాల వర్షన్ల మధ్య తేడాలను దాచడం వంటి సూచనలను ఇచ్చింది. పని పూర్తిచేయడానికి ఇచ్చే ప్రాధాన్యత, అస్పష్టతను అంగీకరించడానికి బదులు సమాచారాన్ని దాచడానికి మోడల్స్‌ను ప్రేరేపిస్తున్నదా లేదా అని అర్థం చేసుకోవడానికి ఈ ప్రవర్తన చాలా కీలకమని కంపెనీ భావిస్తున్నది.

**అనధికారిక చర్యలకు పాల్పడిన మోడల్స్**
ఓపెన్ ఏఐ వెల్లడించిన మిగిలిన నాలుగు కేసుల్లో, మోడల్స్ తమకు కేటాయించిన పనుల పరిధులను దాటి చర్యలు తీసుకున్నాయి. ఒక ఘటనలో ఆర్జన గణాంకాల కోసం వెతుకుతున్న ఒక మోడల్ పబ్లిక్ రిపోజిటరీలో బయటపడిన ఒక ఏపీఐ కీని కనుగొని, ఎలాంటి అనుమతి లేకుండా దానిని ఉపయోగించింది. చివరికి అది కోరిన డాటాను పొందలేకపోయినప్పుడు, గణాంకాలను సృష్టించి అవి అసలు మూలం నుంచే వచ్చినట్టుగా సమర్పించింది. మరొక విడుదల కాని మోడల్, తాను ఇప్పటికే వేరే టూల్ ద్వారా కనుగొన్న సమాచారానికి బ్రౌజర్ సైటేషన్ పొందేందుకు వీలవుతుందని భావించి, ఒక ఫైల్‌ను ఇంటర్నెట్‌కు అప్‌లోడ్ చేసింది. మోడల్ వినియోగదారుని అనుమతి తీసుకోకుండానే ఈ పని చేసిందని ఓపెన్ ఏఐ తెలిపింది. ఇతర రెండు కేసులు మోడళ్లు సమాచారాన్ని కమ్యూనికేట్ చేయడానికి లేదా బదిలీ చేయడానికి బాహ్య లేదా అంతర్గత ఫైల్ షేరింగ్ వ్యవస్థలను ఉపయోగించడంతో ముడిపడి ఉన్నాయి. ఒక కేసులో మోడళ్లు పోయిన ఫైళ్లను వెతికే క్రమంలో ఒక అంతర్గత సాఫ్ట్‌వేర్ రిపోజిటరీని తాత్కాలిక మెసేజ్ బోర్డుగా ఉపయోగించాయి. మరొక కేసులో కలిసి పనిచేస్తున్న ఏజెంట్లు ఒకరి లోకల్ స్టోరేజ్‌ను మరొకరు యాక్సెస్ చేయలేకపోవడంతో టాస్క్‌ఫైళ్లను పబ్లిక్ ఫైల్ హోస్టింగ్ సేవల్లోకి అప్‌లోడ్ చేశాయి.

**ఓపెన్ ఏఐ డిస్‌క్లోజర్ రూల్స్**
ఓపెన్ ఏఐ కొత్త 'మిస్ అలైన్‌మెంట్ డిస్‌క్లోజర్ ఫ్రేమ్‌వర్క్' కింద వెల్లడైన మొదటి నివేదికల సమూహమే ఈ ఆరు ఘటనలు. కొత్త విధానం ప్రకారం, ఉద్యోగులు వారు అనుమానించిన మిస్ అలైన్‌మెంట్‌ను ఫ్లాగ్ చేయవచ్చు. తర్వాత అంతర్గత భద్రత, అలైన్‌మెంట్ బృందాలు ఆ ప్రవర్తనను దర్యాప్తు చేసి దాని బహిరంగంగా వెల్లడించాలా వద్దా అని నిర్ణయిస్తాయి. ఆందోళనలు ఈ ఆరు కేసులకు మాత్రమే పరిమితం కాలేదు. గతంలోనూ ఇలాంటివి జరిగాయి.

# జనన, మరణాల రిజిస్ట్రేషన్‌పై కొత్త రూల్స్..

**-అక్టోబర్ 1 నుంచి అమల్లోకి! ఆలస్యం చేస్తే ఇకఅంతే..**

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జనన, మరణాల రిజిస్ట్రేషన్ (సవరణ) చట్టం--2026 అక్టోబర్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఆలస్యంగా జనన, మరణాలను నమోదు చేసుకునే నిబంధనలను ఈ చట్టం మరింత కఠినతరం చేస్తోంది. ఈ సవరణ బిల్లు లోక్‌సభ, రాజ్యసభ ఆమోదం పొందగా, రాష్ట్రపతి ఆమోదంతో చట్టంగా మారింది.కొత్త చట్టం ప్రకారం.. జననం లేదా మరణం జరిగిన ఒక సంవత్సరం దాటిన తర్వాత, రెండేళ్లలోపు రిజిస్ట్రేషన్ చేయాలంటే సంబంధిత అధికారిక ఎగ్జిక్యూటివ్ మేజిస్ట్రేట్ అనుమతి తప్పనిసరి. ఈ దశలో ఘటనకు సంబంధించిన వివరాలను అధికారులు పరిశీలించిన తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగుతుంది.



అయితే, రెండేళ్లకు మించి ఆలస్యమైన జనన, మరణాల నమోదుకు ఫస్ట్‌క్లాస్ జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఆదేశం తప్పనిసరి కానుంది. అంటే ఇలాంటి దరఖాస్తులపై ఇకపై మరింత కఠినమైన న్యాయపరమైన పరిశీలన ఉండనుంది. జనన, మరణాల నమోదును ఆలస్యం చేయకుండా ప్రజలను ప్రోత్సహించడమే ఈ సవరణల ప్రధాన ఉద్దేశమని ప్రభుత్వం పేర్కొంది. ఆలస్యమైన నమోదుకు సంబంధించి సులభమైన, క్రమబద్ధమైన ధ్రువీకరణ వ్యవస్థను తీసుకురావడంతో పాటు నిబంధనలను కఠినతరం చేసినట్లు తెలిపింది. అక్టోబర్ 1వ తేదీ నుంచి కొత్త నిబంధనలు అమల్లోకి రానున్న నేపథ్యంలో రెండేళ్లకు మించి ఆలస్యమైన జనన, మరణాల రిజిస్ట్రేషన్ విషయంలో ప్రజలు న్యాయపరమైన అనుమతి తీసుకోవాల్సి ఉంటుంది. 1969లో అమల్లోకి వచ్చిన జనన, మరణాల రిజిస్ట్రేషన్ చట్టం ప్రకారం.. జననాలు, మరణాల నమోదు తప్పనిసరి. ఈ రిజిస్ట్రేషన్ ద్వారా జారీ అయ్యే ధ్రువపత్రాలు వ్యక్తి జననం లేదా మరణాన్ని నిరూపించేందుకు చట్టపరమైన ఆధారంగా ఉపయోగపడతాయి.

# నవజాత శిశువులకు బంగారు ఉంగరం

**28న కొత్త పథకం ప్రారంభించనున్న విజయ్**



**చెన్నై సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
తమిళనాడులోని ప్రభుత్వ దవాఖానల్లో పుట్టిన నవజాత శిశువులకు బంగారు ఉంగరం అందించే కొత్త పథకాన్ని సీఎం విజయ్ ఈ నెల 28 నుంచి ప్రారంభించనున్నారు. తైమామస్ తంగ మోతిరమ్ తిట్టం (మేనమామ బంగారు ఉంగరం పథకం) కింద ఒక గ్రాము బంగారు ఉంగరాలను అందించనున్నారు. 2026 జూన్ 22 తర్వాత పుట్టిన వారికి ఈ పథకం వర్తిస్తుంది.తొలిదశ పంపిణీలో భాగంగా 1.28 లక్షల ఉంగరాలను ప్రభుత్వం సిద్ధం చేసింది. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు విజయ్ ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకున్నది. ఈ పథకం పొందాలంటే తల్లిదండ్రులు తమిళనాడుకు చెందిన శాశ్వత నివాసితులై ఉండాలి. ఈ పథకం కోసం విజయ్ ప్రభుత్వం ప్రతి ఏడాది రూ. 755.83 కోట్లు కేటాయించనుంది.

# ఒక్క అణు పరీక్షతో 1,399 భూకంపాలు!

**ఉత్తర కొరియాలో జరిగిన అధ్యయనం వెల్లడి**



**ప్యాంగ్‌యాంగ్ సెప్టెంబర్ 18 నవ సంఘర్షణ**
ఉత్తర కొరియాలో భూకంపాలపై జరిపిన అధ్యయనంలో చాలా భూకంపాలకు అణు పరీక్షలే కారణమని తేలింది. 2017లో ఆ దేశం తన చివరి అణు పరీక్ష జరిపిందని.. ఆ తర్వాత కూడా భూకంపాలు సంభవించాయని.. వాటిలో ప్రతిదీ ముందు దాని కంటే బలమైనదని వెల్లడించింది. మంటప్ పర్వతం కింద ఉత్తర కొరియా 2006-2017 మధ్య కాలంలో ఆరు అణు పరికరాలను పేల్చింది. అణు పరీక్షలు భూమిలో ప్రకంపనలు కలిగిస్తాయి.దక్షిణ కొరియాలోని పుసాన్ నేషనల్ యూనివర్సిటీ భూకంప శాస్త్రవేత్త క్వాంగ్-హి కిమ్ సైన్స్ అలర్ట్‌తో మాట్లాడుతూ పేలుడు జరిగిన వెంటనే అత్యంత తీవ్రంగా ఉండి ఆ తర్వాత క్షీణించడానికి బదులుగా భూ ప్రకంపనలు అనేక సంవత్సరాల పాటు పెరుగుతూ వచ్చాయని తెలిపారు. అక్టోబర్ 2006- 3 సెప్టెంబర్ 2017 మధ్య కాలంలో మంటప్ పర్వతం కింద 1399 చిన్న భూకంపాలు ఏర్పడినట్టు మ్యాచ్డ్-ఫిల్టర్ డిటెక్షన్ సాంకేతికత ద్వారా కనుగొన్నారు.

# బిజినెస్

# భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు

**హైదరాబాద్,**
బులియన్ మార్కెట్‌లో బంగారం, వెండి ధరలు మరోసారి భారీగా పెరిగాయి. అంతర్జాతీయ మార్కెట్‌లోని పరిణామాలు, పెట్టుబడిదారుల కొనుగోళ్లు, మార్కెట్‌లో నెలకొన్న పరిస్థితుల ప్రభావంతో పసిడి, వెండి ధరలు పైకి కదిలాయి. దీంతో బంగారం కొనుగోలు చేయాలని భావిస్తున్న వారికి ధరలు మరింత భారంగా మారాయి. 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఒక్కరోజులోనే రూ.1,450 పెరిగింది. దీంతో పసిడి ధర రూ.1,41,550కు చేరుకుంది. సాధారణంగా ఆభరణాల తయారీలో ఎక్కువగా వినియోగించే 22 క్యారెట్ల బంగారం ధర ఈ స్థాయికి చేరుకోవడం గమనార్హం. పెళ్లిళ్లు, శుభకార్యాల కోసం బంగారం కొనుగోలు చేసే వారిపై ఈ పెరుగుదల నేరుగా ప్రభావం చూపనుంది. మరోవైపు 24 క్యారెట్ల మేలిమి బంగారం ధర కూడా గణనీయంగా పెరిగింది. 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,580 పెరిగి రూ.1,54,420కు చేరింది. దీంతో స్వచ్ఛమైన బంగారం ధర మరోసారి రికార్డు స్థాయిల్లో కొనసాగుతోంది. బంగారాన్ని పెట్టుబడి సాధనంగా చూసే వారిలోనూ ధరల పెరుగుదల



ఆసక్తిని పెంచుతోంది. వెండి ధరల్లోనూ ఇదే పరిస్థితి కనిపించింది. కిలో వెండి ధర ఏకంగా రూ.5,000 పెరిగింది. దీంతో కిలో వెండి ధర రూ.2,50,000కు చేరుకుంది. పారిశ్రామిక అవసరాలతో పాటు ఆభరణాలు, పెట్టుబడుల కోసం వెండికి డిమాండ్ ఉండటంతో ధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనూ బంగారం, వెండి ధరలు దాదాపు ఇదే స్థాయిలో కొనసాగుతున్నాయి. అయితే నగరాలు, ప్రాంతాలను బట్టి స్థానిక పన్నులు, తయారీ చార్జీలు, ఇతర ఖర్చుల కారణంగా ఆభరణాల దుకాణాల్లో తుది ధరల్లో స్వల్ప తేడాలు ఉండే అవకాశం ఉంది. బంగారం కొనుగోలు చేసే సమయంలో రోజువారీ మార్కెట్ ధరతో పాటు మేకింగ్ చార్జీలు, జీఎస్టీ తదితరాలను కూడా వినియోగదారులు పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. వరుసగా ధరలు పెరుగుతుండటంతో బంగారం, వెండి మార్కెట్‌పై కొనుగోలుదారుల దృష్టి మరింత పెరిగింది. ధరలు మరింత పెరుగుతాయా, లేక కొంతకాలం తర్వాత తగ్గుతాయా అన్నది మార్కెట్ పరిణామాలపై ఆధారపడి ఉంటుంది. ప్రస్తుతానికి మాత్రం పసిడి, వెండి ధరలు భారీ స్థాయిలో కొనసాగుతున్నాయి.

## జెప్టోలో ఐఫోన్ 18 ప్రో అమ్మకాలు ప్రారంభం




**న్యూఢిల్లీ,**
ప్రముఖ శీఘ్ర వాణిజ్య సంస్థ జెప్టోలో ఐఫోన్ 18 ప్రో సిరీస్ విక్రయాలు ప్రారంభమయ్యాయి. ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్‌తో పాటు ఎయిర్‌పాడ్స్ 5ను కూడా జెప్టో ద్వారా కొనుగోలు చేసే అవకాశం వినియోగదారులకు అందుబాటులోకి వచ్చింది. ప్రస్తుతం ఈ విక్రయాలను ఢిల్లీ ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, చెన్నై నగరాలకే పరిమితం చేశారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న వినియోగదారులు జెప్టో ద్వారా తమకు కావాల్సిన ఉత్పత్తులను ఆర్డర్ చేసుకోవచ్చు. ఐఫోన్ 18 ప్రో, ఐఫోన్ 18 ప్రో మ్యాక్స్ కొనుగోలుపై ఎంపిక చేసిన క్రెడిట్ కార్డులతో చెల్లింపు చేస్తే గరిష్ఠంగా రూ.7,000 వరకు తక్షణ రాయితీ పొందవచ్చు. దీంతో కొత్త ఐఫోన్ కొనుగోలుదారులకు కొంత ధర ప్రయోజనం లభించనుంది. అలాగే ఎయిర్‌పాడ్స్ 5 కొనుగోలుపై రూ.1,500 వరకు రాయితీ అందిస్తున్నారు. ఈ ప్రత్యేక రాయితీలు ఎంపిక చేసిన యాక్సిస్, ఐసీఐసీఐ, ఎస్‌బీఐ బ్యాంకులకు చెందిన క్రెడిట్ కార్డులకు మాత్రమే వర్తిస్తాయి. కార్డు, ఆఫర్ నిబంధనలను బట్టి రాయితీలో మార్పులు ఉండే అవకాశం ఉంది.

## రూ.51కే జియో అపరిమిత 5జీ డేటా ప్లాన్!

**ముంబై, సెప్టెంబర్ 18**
రిలయన్స్ జియో తమ వినియోగదారుల కోసం రూ.51కే అపరిమిత 5జీ డేటా సౌకర్యాన్ని అందించే కొత్త ప్రీపెయిడ్ ప్లాన్‌ను తీసుకొచ్చింది. తక్కువ మొత్తంతో 5జీ డేటాను వినియోగించుకోవాలనుకునే వారికి ఈ ప్లాన్ ఉపయోగపడనుంది. ఈ ప్లాన్ ద్వారా 4జీ వినియోగదారులు కూడా 5జీ సేవలను పొందే అవకాశం ఉంది. అయితే ఇందుకోసం వినియోగదారుల వద్ద ఇప్పటికే రోజుకు 1.5 జీబీ డేటా, నెల రోజుల కాలపరిమితి ఉన్న ప్రస్తుత రీఛార్జ్ ప్లాన్ ఉండాలి. అలాంటి ప్లాన్ ఉన్నవారు అదనంగా రూ.51తో రీఛార్జ్ చేసుకుంటే 5జీ అపరిమిత డేటా సౌకర్యాన్ని పొందవచ్చు. రూ.51 ప్లాన్‌కు ప్రత్యేకంగా కొత్త కాలపరిమితి ఉండదు. వినియోగదారుడి ప్రస్తుత రీఛార్జ్ ప్లాన్ ఎంతకాలం చెల్లుబాటులో ఉంటుందో అంతకాలం ఈ అదనపు 5జీ డేటా సౌకర్యం కూడా కొనసాగుతుంది. అంటే ప్రస్తుత ప్లాన్ గడువు ముగిసే వరకు రూ.51 ప్లాన్




ప్రయోజనాలను వినియోగించుకోవచ్చు. అయితే అపరిమిత 5జీ డేటా పొందాలంటే వినియోగదారుడి ప్రాంతంలో జియో 5జీ నెట్‌వర్క్ అందుబాటులో ఉండాలి. అలాగే 5జీ సేవలకు అనుకూలమైన ఫోన్ అవసరం. 5జీ నెట్‌వర్క్ పరిధిలోకి వెళ్లినప్పుడు అపరిమిత డేటాను వినియోగించుకోవచ్చు. ప్రస్తుతం రోజువారీ డేటా పరిమితి కారణంగా అదనపు డేటా కోసం ప్రత్యేక రీఛార్జ్‌లు చేసుకునే వినియోగదారులకు ఈ రూ.51 ప్లాన్ మరో అవకాశంగా మారింది. తక్కువ ధరతో అదనపు 5జీ డేటాను పొందే అవకాశం ఉండటంతో జియో వినియోగదారుల్లో ఈ ప్లాన్‌పై ఆసక్తి నెలకొంది.

# స్పోర్ట్స్

## చరణి స్పిన్‌కు జపాన్ విలవిల..
## ఆసియా క్రీడల సెమీఫైనల్లో భారత్..!

ఆసియా క్రీడల్లోనూ భారత మహిళల జట్టు అదరగొట్టింది. క్వార్టర్ ఫైనల్లో తిప్పేసిన శ్రీ చరణి(4-10) కెరీర్లోనే అత్యుత్తమ గణాంకాలు నమోదు చేయడంతో అలవోకగా జపాన్ ను చిత్తు చేసింది టీమిండియా. స్వల్ప ఛేదనలో ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్, 2-13) విధ్వంసక బ్యాటింగ్‌తో ప్రత్యర్థి బౌలర్లను బెంబేలెత్తించింది. ఎనిమిది వికెట్ల తేడాతో భారీ విజయం సాధించిన ఉమెన్ ఇన్ బ్లూ సెమీస్‌కు దూసుకెళ్లింది. డిఫెండింగ్ ఛాంపియన్‌గా ఆసియా కప్‌లో అడుగుపెట్టిన భారత జట్టు టైటిల్ నిలబెట్టుకునే దిశగ సాగుతోంది. నిరుడు గోల్డ్ మెడల్‌తో సత్తా చాటిన హర్మన్‌ప్రీత్ కౌర్ బృందం.. దర్జాగా సెమీస్‌లో దూసుకెళ్లింది. శుక్రవారం జరిగిన క్వార్టర్ ఫైనల్లో జపాన్ బ్యాటర్లను శ్రీ చరణి(4-10) వణికించింది. ఈ తెలుగమ్మాయి సంచలన ప్రదర్శనతో 57 పరుగులకే ఆతిథ్య దేశం జట్టు కుప్పకూలింది. అనంతరం ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్) తుఫాన్ ఇన్నింగ్స్‌తో 5 ఓవర్లల్లోనే ఉమెన్ ఇన్ బ్లూ జయకేతనం ఎగురవేసింది.



**చరణి, షఫాలి పోటీపడి**
తొలుత బ్యాటింగ్ చేసిన జపాన్‌ను భారత స్పిన్నర్లు స్వల్ప స్కోర్‌కే కట్టడి చేశారు. ఓపెనర్ అయకా కటో స్టఫోర్డ్(25) ప్రతిఘటించినా.. శ్రీ చరణి(4-10), షఫాలీ వర్మ(2-13)ల ధాటికి మిగతా వారు ఇలా వచ్చి అలా వెళ్లారు. ఒకే ఓవర్లో రెండేసి వికెట్లతో చరణి జపాన్‌ను కోలుకోలేని దెబ్బకొట్టింది. ఈ స్పిన్ ద్వయం వికెట్ల వేటతో ప్రత్యర్థిని 57కే పరిమితం చేసింది టీమిండియా. అనంతరం స్వల్ప లక్ష్యాన్ని ఐదు ఓవర్లలోనే టీమిండియా ఉఫ్‌మనిపించింది.ఓపెనర్ షఫాలీ వర్మ(40 నాటౌట్) మెరుపు అరంభాన్నిస్తూ.. 15 బంతుల్లోనే ఆరు ఫోర్లు, రెండు సిక్సర్లతో విరుచుకుపడింది. జి.కమలిని(0), భారతి ఫుల్‌మాలి(6)లు విఫలమైనా షఫాలి దూకుడుతో జపాన్ బౌలర్లు అల్లాడిపోయారు. రీచా ఘోష్(12 నాటౌట్) జతగా టీమిండియాకు 8 వికెట్ల విజయం కట్టబెట్టింది డాషింగ్ ఓపెనర్. అద్భుత విజయంతో సెమీస్ చేరిన భారత్.. ఫైనల్ బెర్తు కోసం సెప్టెంబర్ 20వ తేదీన బంగ్లాదేశ్‌ను ఢీ కొట్టనుంది. అదే రోజు ఉదయం తొలి సెమీస్‌లో పాకిస్థాన్, శ్రీలంక తలపడనున్నాయి.

## బీసీసీఐ చీఫ్ సెలెక్టర్‌గా పార్థివ్ పటేల్..
## అగార్కర్‌కు చెక్ పడటం ఖాయమేనా!

**త్వరలో ముగియనున్న అజిత్ అగార్కర్ పదవీకాలం**
**చీఫ్ సెలక్టర్ రేసులో ముందున్న పార్థివ్ పటేల్**
**ఇటీవల బీసీసీఐ రివ్యూ మీటింగ్‌కు అగార్కర్ డుమ్మా**

భారత పురుషుల క్రికెట్ సెలెక్షన్ కమిటీలో త్వరలోనే భారీ మార్పులు చోటుచేసుకునేలా కనిపిస్తున్నాయి. ప్రస్తుత చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ కాంట్రాక్ట్ పొడిగింపుపై బీసీసీఐతో సమ్మతి కుదరకపోతే, అతడి స్థానంలో మరొకరిని ఎంపిక చేసే అవకాశం ఉంది. అయితే ఈ రేసులో భారత మాజీ వికెట్ కీపర్ పార్థివ్ పటేల్ ముందంజలో ఉన్నాడు! గత ఆరు నెలలుగానే భారత క్రికెట్ వర్గాల్లో పార్థివ్ పేరు ప్రముఖంగా వినిపిస్తోందని, బోర్డులోని కీలక అధికారులు అతడి వైపే మొగ్గు చూపుతున్నారని సమాచారం.

**కీలక మీటింగ్‌కు అగార్కర్ డుమ్మా!**
ఇటీవల హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, టెస్ట్, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్, టీ20 కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, సెంటర్ ఆఫ్



ఎక్సలెన్స్ హెడ్ వీవీఎస్ లక్ష్మణ్‌లతో బీసీసీఐ నిర్వహించిన అత్యున్నత స్థాయి రివ్యూ మీటింగ్‌కు అగార్కర్ హాజరుకాకపోవడం తీవ్ర చర్చనీయాంశమైంది. అతడు వ్యక్తిగత పనుల వల్ల అందుబాటులోకి రాలేకపోయాడని బీసీసీఐ సెక్రటరీ దేవజిత్ సైకియా వెల్లడించారు. అయితే అంత ముఖ్యమైన సమావేశానికి చీఫ్ సెలెక్టర్ రాకపోవడం వెనుక పెద్ద కారణమే ఉందనే ప్రచారం జరుగుతోంది.ఒకవేళ ఈ బాధ్యతలు పార్థివ్ పటేల్‌కు దక్కితే, అతడు 25 టెస్టుల అనుభవంతో ప్రస్తుత సెలెక్షన్ ప్యానెల్‌లోనే అత్యంత సీనియర్ సభ్యుడిగా ఉంటాడు. ప్రస్తుతం ఉన్న ప్యానెల్‌లో ఎస్.ఎస్ దాస్ (23 టెస్టులు), ఆర్పీ సింగ్ (14), ప్రజ్ఞాన్ ఓజాయ్ (24), అజయ్ రాత్రా (6) ఉన్నారు. వెస్టిండీస్‌తో సిరీస్, ఇరానీ కప్‌లకు జట్లను ఎంపిక చేయడమే అగార్కర్‌కు చివరి సెలెక్షన్ మీటింగ్ అని జోరుగా ప్రచారం సాగుతోంది.

**2027 వన్డే వరల్డ్ కప్ దిశగా వ్యూహాలు**
ప్రస్తుతం గుజరాత్ టైటాన్స్ జట్టుకు అసిస్టెంట్ అండ్ బ్యాటింగ్ కోచ్‌గా సేవలు అందిస్తున్న పార్థివ్ పటేల్, ఈ బీసీసీఐ రోల్ ఖరారైతే ఐపీఎల్ బాధ్యతల నుంచి తప్పుకోవాల్సి ఉంటుంది. 2027 వన్డే ప్రపంచ కప్ సమీపిస్తున్న వేళ, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్ కొనసాగుతున్న తరుణంలో, టీమిండియా భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని బీసీసీఐ త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన చేసే అవకాశం ఉంది.

## ఆసియా హంగామా..
## నేటి నుంచి ఆసియా గేమ్స్

**-45 దేశాల నుంచి 11 వేల క్రీడాకారులు పోటీ**
**-భారత్ నుంచి బరిలో 501 మంది**
**-హాంగ్జౌ 106 పతకాల రికార్డును దాటడమే లక్ష్యం**

**నగోయా**
ఆసియా ఖండంలోనే అతిపెద్ద క్రీడా సంబురం, భారత క్రీడాకారులు స్వర్ణకాంతులు.. వెండి వెలుగులు.. కంచు మోతలు మోగించే మెగా క్రీడోత్సవం రానే వచ్చింది. 20వ ఎడిషన్ ఆసియా గేమ్స్‌కు జపాన్‌లోని పారిశ్రామిక నగరం నగోయా




సర్వాంగ సుందరంగా సిద్ధమైంది. శనివారం అట్టహాసంగా జరిగే ప్రారంభోత్సవంతో మెగా గేమ్స్ హంగామా అధికారికంగా షురూ కానుంది. ఒలింపిక్స్ కంటే ఎక్కువ క్రీడలు (43 విభాగాల్లో) ఉన్న ఆసియాడ్‌లో 45 దేశాల నుంచి దాదాపు 11 వేల మంది అథ్లెట్లు పోటీపడుతున్నారు. 2022 హాంగ్జౌ ఆసియాడ్‌లో నాలుగో స్థానంలో నిలిచి సాధించిన చారిత్రాత్మక 106 పతకాల రికార్డును తిరగరాయాలనే పట్టుదలతో భారత్ ఈసారి 501 మంది అథ్లెట్లతో కూడిన భారీ బృందాన్ని 37 ఆటల్లో బరిలోకి దింపుతోంది. 2036 నాటికి ప్రపంచ టాప్-10 క్రీడా దేశాల్లో ఒకటిగా, 2047 నాటికి టాప్-5లో నిలవాలనే భారత్ సుదీర్ఘ లక్ష్యానికి ఈ ఆసియా క్రీడోత్సవం ఒక కీలకమైన పరీక్షగా నిలవనుంది. ఎన్నో ఆశలతో నగోయా చేరుకున్న భారత అథ్లెట్లు ఇరుకైన గదులు, పోటీలకు సుదూర ప్రాంతాల్లోని అరకొర వసతులతో ఎదురైన ఇబ్బందులను పక్కనబెట్టి తమ దృష్టిని మైదానంలో ప్రదర్శనపై కేంద్రీకరించారు. అక్టోబర్ 4వ తేదీ వరకు ఈ మెగా ఈవెంట్ జరగనుంది.

**అథ్లెటిక్స్, షూటింగ్‌పై భారీ ఆశలు**
భారత పతకాల వేటలో అథ్లెటిక్స్, షూటింగ్ విభాగాలు కీలక పాత్ర పోషించనున్నాయి. వరుసగా రెండుసార్లు పసిడి నెగ్గిన స్టార్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా గాయం కారణంగా దూరమైనప్పటికీ 74 మందితో కూడిన భారత అథ్లెటిక్స్ దళం కొండంత ఆశలతో ఉంది. షాట్‌పుట్‌లో తజిందర్‌పాల్ సింగ్ తూర్ హ్యాట్రిక్ స్వర్ణం సాధించాలని పట్టుదలతో ఉన్నాడు. మురళీ శ్రీశంకర్ (లాంగ్ జంప్), గుల్వీర్ సింగ్ (డిస్టెన్స్ రన్), రోహిత్ యాదవ్ (జావెలిన్), తేజస్విన్ శంకర్ (డెకాథ్లాన్), యర్రాజి జ్యోతి (100 మీటర్ల హర్డిల్స్), ప్రవీణ్ చిత్రవేల్ (ట్రిపుల్ జంప్) పసిడి రేసులో ముందున్నారు. గత ఎడిషన్‌లో 6 గోల్డ్ సహా 29 మెడల్స్ సాధించిన అథ్లెటిక్స్ విభాగం నుంచి భారత్ మరోసారి ఆ స్థాయి ప్రదర్శన ఆశిస్తోంది. ఇక, షూటింగ్‌లో ఒలింపిక్ డబుల్ మెడలిస్ట్ మను భాకర్, గత ఆసియాడ్‌లో స్వర్ణం, మూడు రజతాలు నెగ్గిన తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ ఫేవరెట్‌గా బరిలోకి దిగుతున్నారు. వీళ్ల నేతృత్వంలోని 30 మంది షూటర్లు పతకాలపై గురి పెట్టారు. అంతర్జాతీయ షూటింగ్ ఈవెంట్లలో అదరగొడుతున్న భారత్‌కు ఈ మెగా గేమ్స్‌లో చైనా షూటర్ల నుంచి గట్టి పోటీ ఎదురుకానుంది.

నవ సంఘర్షణ
తెలుగు దినపత్రిక
శనివారం 19-9-2026



హాట్ పోజులతో హీట్ పుట్టిస్తున్న 'హిట్' బ్యూటీ మీనాక్షి చౌదరి

# 'ది ప్యారడైజ్' చిత్రానికి మరో టైటిల్ పెట్టాల్సి వస్తే అది 'సమ్మక్క' : నాని



నేచురల్ స్టార్ నాని హీరోగా, శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో తెరకెక్కిస్తున్న మోస్ట్ అంటెసిపేటెడ్ యాక్షన్ మూవీ 'ది ప్యారడైజ్' . ఈ చిత్రం సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రాబోతుండగా వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటుంది చిత్రయూనిట్.అయితే ప్రమోషన్స్‌లో భాగంగా కథనాయకుడు నాని ఈ సినిమా టైటిల్‌పై చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం వైరల్‌గా మారాయి. నాని మాట్లాడుతూ.. ఒకవేళ తమ సినిమాకు 'ది ప్యారడైజ్' కాకుండా వేరే ప్రత్యామ్నాయ శీర్షిక పెట్టాల్సి వస్తే మాత్రం ఖచ్చితంగా 'సమ్మక్క' అనే టైటిల్ సరిగ్గా సరిపోతుందని పేర్కొన్నారు. ప్రస్తుతం నాని చేసిన ఈ వ్యాఖ్యలు సినిమా సర్కిల్స్‌లో, సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. అయితే సమ్మక్క అనేది నాని తల్లి పాత్ర పేరు అని తెలుస్తుంది. కాగా దీనిపై క్లారిటీ రావాలంటే సినిమా వచ్చేవరకు వెయిట్ చేయాలి. శ్రీకాంత్ ఓదెల దర్శకత్వంలో రూపుదిద్దుకుంటున్న ఈ చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. భారీ తారాగణంతో వస్తున్న ఈ సినిమా సెప్టెంబర్ 24న ప్రేక్షకుల ముందుకు రానుంది.

# ఆరు నెలల్లో వెయ్యికోట్లు



'పుష్ప' ఫ్రాంచైజీ, యానిమల్, ఛావా, సికిందర్, ది గర్ల్‌ఫ్రెండ్ సినిమాలతో ఒకే ఏడాది వేలకోట్ల వసూళ్లు రాబట్టి సినీ సామ్రాజ్యానికి క్వీన్‌గా అవతరించింది రష్మిక మందన్న. ఇక ఏ హీరోయిన్‌కైనా ఈ స్థాయి ట్రాక్ రికార్డు కష్టమే అని అంతా అనుకుంటున్న తరుణంలో ఉన్నట్టుండి మలయాళ భామ మమితాబైజు ఊడిపడింది. ఆర్నెల్ల క్రితం ధనుష్‌తో ఆమె నటించిన 'కర' సినిమా పెద్దగా ఆడలేదు. కానీ 50కోట్ల వసూళ్లు రాబట్టింది. ఇక అక్కడ్నుంచి మొదలైంది మమితాబైజు విజయవిహారం.ప్రదీప్ రంగనాథ్‌తో ఆమె నటించిన 'డ్యూడ్' సినిమా వందకోట్ల వసూళ్లు రాబట్టింది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌తో కలిసి నటించిన 'జననాయగన్' 300కోట్లు, రీసెంట్‌గా విడుదలైన మలయాళ చిత్రం 'బెత్లహోమ్ కుటుంబ యూనిట్' చిత్రం 300కోట్లు, సూర్య తాజా బ్లాక్‌బస్టర్ 'విశ్వనాథ్ అండ్ సన్స్'తో 260కోట్లు.. ఇలా కేవలం ఆరు నెలల వ్యవధిలోనే తన సినిమాల వసూళ్లతో వెయ్యికోట్ల మార్క్‌ని దాటేసింది మమితా బైజు. ఆమె నటించిన మూడు సినిమాలు వరుసగా 200కోట్ల వసూళ్లు రాబట్టడం విశేషం.

# ఓటీటీలోకి వచ్చేసిన రవితేజ 'ఇరుముడి'..



మాస్ మహారాజా రవితేజ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం 'ఇరుముడి' ఓటీటీలోకి వచ్చేసింది. టాలెంటెడ్ డైరెక్టర్ శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం, తండ్రీకూతుళ్ల మధ్య ఉండే పవిత్రమైన భావోద్వేగాలు మరియు అంకితభావంతో కూడిన భక్తి నేపథ్యంలో రూపొందింది. థియేటర్లలో ప్రేక్షకులను ఎంతగానో అలరించిన ఈ సినిమా, ఇప్పుడు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఓటీటీ ప్రేక్షకులను అలరించేందుకు నేటి నుంచి (సెప్టెంబర్ 18) ప్రముఖ డిజిటల్ స్ట్రీమింగ్ వేదిక 'నెట్‌ఫ్లిక్స్ లో అధికారికంగా స్ట్రీమింగ్ అవుతోంది.కేవలం తెలుగులోనే కాకుండా తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఈ చిత్రం ఒకేసారి అందుబాటులోకి రావడం విశేషం. కుటుంబ సమేతంగా హాయిగా ఇంటి వద్దే కూర్చుని చూసేందుకు తగిన చక్కటి ఎమోషనల్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ ఇది. థియేటర్లలో ఈ సినిమాను వీక్షించలేకపోయిన ప్రేక్షకులు, అభిమానులు నెట్‌ఫ్లిక్స్ వేదికగా ఈ అద్భుతమైన చిత్రాన్ని వీక్షించవచ్చు.

# మహేశ్‌బాబుతో భన్సాలీ సినిమా?



అగ్ర హీరో మహేశ్‌బాబుతో ప్రముఖ బాలీవుడ్ దర్శకుడు సంజయ్‌లీలా భన్సాలీ ఓ చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారా? అంటే ఔననే అంటున్నాయి బాలీవుడ్ వర్గాలు. సంజయ్‌లీలా భన్సాలీ ఇటీవలే మహేశ్‌బాబుని కలిసి కథ చెప్పారని మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. భన్సాలీ శైలి భారీ సెట్లు, గ్రాండ్ విజువల్స్, బలమైన భావోద్వేగాలతో సాగే పీరియాడిక్ కథ ఇదని ప్రచారం జరుగుతున్నది. గతంలో కూడా అల్లు అర్జున్, ఎన్టీఆర్, రామ్‌చరణ్ వంటి అగ్ర హీరోలతో సంజయ్‌లీలా భన్సాలీ సినిమా చేయొచ్చనే వార్తలొచ్చాయి.అయితే ఇవేవీ కార్యరూపం దాల్చలేదు. ఈ నేపథ్యంలో మహేశ్‌బాబు-భన్సాలీ ప్రాజెక్ట్‌పై జరుగుతున్న ప్రచారం ప్రాధాన్యతను సంతరించుకుంది. ప్రస్తుతం మహేశ్‌బాబు 'వారణాసి'పైనే తన దృష్టిని కేంద్రీకరించారు. ఈ సినిమా వచ్చే ఏడాది ఏప్రిల్‌లో విడుదలకు సిద్ధమవుతున్నది. ఇక సంజయ్‌లీలా భన్సాలీ 'లవ్ అండ్ వార్' చిత్రం జనవరిలో ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ రెండు చిత్రాలు పూర్తయ్యాకే మహేష్‌బాబు-సంజయ్‌లీలా భన్సాలీ సినిమాపై స్పష్టత వస్తుందంటున్నారు.

## 'ధురంధర్', 'హనుమాన్ అంశ్' చిత్రాలకు షాక్..

# ఆస్కార్ బరిలో మరాఠి సినిమా..!



భారత దేశం నుంచి అందర్నీ ఆశ్చర్యపరుస్తూ మరాఠి చిత్రం 'గొంధల్' ఆస్కార్ 2027 బరిలో నిలిచింది. వచ్చే ఏడాది అకాడమీ అవార్డులకు ఈ సినిమా అధికారికంగా ఎంట్రీ సాధించింది. ఈ ఏడాది బ్లాక్‌బస్టర్ 'ధురంధర్' సిరీస్, ఇటీవలే వసూళ్లలో పుంజుకున్న 'హనుమాన్ అంశ్' చిత్రాలను వెనక్కినెట్టింది మరాఠి థ్రిల్లర్. సంతోష్ దవాఖర్ దర్శకత్వం వహించిన ఈ సినిమా 99వ అకాడమీ అవార్డుల్లో 'బెస్ట్ ఇంటర్నేషన్ ఫీచర్ విభాగం'లో పోటీపడనుంది. ఈ విషయాన్ని భారతీయ చిత్ర సమఖ్య శుక్రవారం వెల్లడించింది.వచ్చే ఏడాది ఆస్కార్ అవార్డులకు భారత్ నుంచి మరాఠి చిత్రం గొంఢల్ ఎంపికైంది. బెస్ట్ ఇంటర్నేషనల్ ఫీచర్ విభాగంలో ఈ సినిమా అధికారికంగా ఎంట్రీ సాధించింది. ఆస్కార్ నామినేషన్ కోసం దేశవ్యాప్తంగా మొత్తం 33 సినిమాలు పోటీపడ్డాయి. వీటిలో 14 హిందీ సినిమాలు ఉండగా.. తెలుగు నుంచి పెద్ది, ఇరుముడి, సింగ్ గీతం, ఎగ్వాలు రిజిష్టర్ అయ్యాయి. ఇక గుజరాతీ, మరాఠి నుంచి నాలుగేసి చిత్రలు, తమిళం నుంచి మూడు, మలయాళం నుంచి ఒకటి, నగమెసె నుంచి ఒకటి.. ఒక సైలెంట్ ఫిల్మ్ ఉన్నాయి. చివరకు సంతోష్ దవాఖర్ తెరకెక్కించిన ఈ థ్రిల్లర్ కథాంశానికి జ్యూరీ ప్యానెల్ జై కొట్టింది. సంతోష్ 2025లో అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్ ఇండియాలో సిల్వర్ పికాక్ అవార్డు విజేత. 99వ ఆస్కార్ వేడుకలు 2027 మార్చి 14వ తేదీన లాస్ ఏంజెల్స్‌లోని డాల్బీ థియేటర్‌లో జరుగనున్నాయి.